

నిజాన్ని ధైర్యంగా చెప్తుంది

# నేటిధాత్రి ®

22ND ANNIVERSARY
వసంతాల ఆర్థోదృష్టం 2004-2026

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 02-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 116 రూ॥ 6.00




# గేమ్ స్టార్ట్ “నౌ”

## ఇక ఏరివేతే...వేల కోట్ల వసూళ్లే

## కోట్లలో బకాయిలున్న “పెద్ద పెద్ద”మిల్లర్లు

## గతంలోనే అవినీతి మిల్లర్ల చిట్టా బయట పెట్టిన “నేటిధాత్రి”




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- నాయకులుగా చెలామణి అవుతూ అధికారులను గుప్పిట్లో పెట్టు కున్నారు.
- లంచాలు ఎరవేసి అధికారులను ప్రసన్నం చేసుకున్నారు.
- అడిగినన్ని వడ్లు ఇచ్చి మిల్లర్ల వద్ద లంచాలకు మరిగారు.
- ఇంత దూరం వస్తుందని ఊహించక అధికారులు బాగా ఇరుక్కున్నారు.
- అటు మిల్లర్ల నుంచి ఒత్తిళ్ళు, బెదిరింపులతో కకావికలమవుతున్నారు!
- మిల్లర్లను పట్టించ లేక, పై స్థాయి అధికారుల ఆదేశాలు అమలు చేయలేక తలలు పట్టుకుంటున్న ఉద్యోగులు!
- మిల్లర్లు అధికారుల మీద తోసేసి తప్పించుకోవాలని చూస్తున్నారు.
- మిల్లుల మీద సివిల్ సప్లై ఉన్నతాధికారులు ముకుమ్మడి దాడులు!
- ఎటు పాలుపోని స్థితిలో ఇరుక్కుపోయిన మిల్లర్లు!
- మిల్లర్లు అక్రమంగా తిన్నదంతా కక్కించేందుకు అధికారుల దూకుడు!
- ఇప్పటి వరకు కింద స్థాయి అధికారులకు లంచాలు విసిరి వడ్లు తిన్నారు.
- ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్లు కూడ బెట్టుకున్నారు.







## మిల్లర్లు “విల విల”.. అధికారులు “గిలగిల!”

- ఇక దారిలేక, లొంగిపోలేక పారిపోయి తల దాచుకుంటున్నారు.
- ప్రభుత్వం ఇచ్చిన వడ్లు ఇప్పటి దాకా ఫలహారం చేసుకున్నారు.
- అడిగే వారు ఉండరని కోట్ల రూపాయల వడ్లు మింగేశారు.
- పై నుంచి అధికారులు వస్తున్నారని తెలిసి సమాచారం ఇవ్వలేదని కింద స్థాయి అధికారులపై మిల్లర్ల గాండ్రింపులు!
- కింది స్థాయి అధికారుల అవినీతి బాగోతాలన్నీ బైట పెడతామని మిల్లర్ల బెదిరింపులు.
- మిల్లులు లేకున్నా లంచాలకు మరిగి ఇంత కాలం అధికారులు వడ్లు కేటాయించారు.
- ప్రభుత్వ పెద్దలు రంగంలోకి దిగడంతో వేటు పడుతుందని భయపడుతున్నారు.
- ఉద్యోగాలు పోతాయన్న భయాలు, లంచాల వ్యవహారాల ఉక్కపోతలు.
- ఏళ్ల తరబడి ట్రాన్స్ఫర్లు లేకుండా పాతుకుపోయారు.
- అడ్డగోలుగా అక్రమ మిలర్ల వద్ద లంచాలు తిన్నారు.
- ఇప్పుడు మిల్లర్ల నుంచి బూతులు తింటున్నారు.
- బండారాలు బైటపడితే దిక్కేమిటి అని కుమిలి పోతున్నారు!

## పై అధికారులు “చక చక”.. కింద స్థాయి అధికారులు “గజ గజ!”

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎన్నటికైనా పాపం పండకపోదు? చేసిన పాపం ఊరికే పోదు!! అని పెద్దలు ఎనాడో చెప్పారు. అయినా పాపం చేసే వారు చేస్తూనే వున్నారు. ఫలితాలు అనుభవిస్తూనే వున్నారు. అయినా సమాజంలో మార్పు రావడం లేదు. దొరికితే దొంగ లేకుంటే దొరగా బతుకొచ్చన్న ఆలోచనతో తప్పులు మీద తప్పులు చేస్తున్న వారు పెరిగిపోతూనే వున్నారు. శిక్షలు అనుభవిస్తూనే వున్నారు. అయినా చాల మంది మారడం లేదు. తప్పులు చేయకుండా వుండడం లేదు. పాపాలు మూటగట్టుకోకుండా బతకడం లేదు. సరిగ్గా అలాంటి పాపాలు, దుర్మార్గాలు చేస్తున్న వారు కొంత మిల్లర్ల రూపంలో వున్నారు. వారు చేసే పాపాలకు అదికారులను తోడు తీసుకుంటున్నారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు సివిల్ సప్లై శాఖను దోచుకుతింటున్నారు. ఈ విషయాన్ని నేటిధాత్రి దినపత్రిక గత 8 సంవత్సరాలుగా అనేక వార్తా కథనాలు ప్రచురిస్తూనే వస్తోంది. సివిల్ సప్లైశాఖలో జరిగితే ప్రతి అవినీతిని వెలికి తీస్తూనే వుంది. గత ఎనమిది సంవత్సరాలుగా ఉన్నత స్దాయి నుంచి కింది స్థాయి వరకు జరుగుతున్న అక్రమాలపై కథనాలు రాస్తూనే వుంది. కాని మొదటిసారి ఆ కథనాలకు విలువ చేకూరింది. సివిల్ సప్లైశాఖ ఉన్నతాదికారులు కదిలారు. అక్రమ మిల్లర్ల భరతం పట్టే పని మొదలు పెట్టారు. ఏక కాలంలో తెలంగాణ వ్యాప్తంగా అక్రమ మిల్లర్లపై దాడులు నిర్వహిస్తున్నారు. పెద్ద పెద్ద మిల్లర్లుగా చెలామణి అవుతూ, కోట్లాది రూపాయల ప్రజా దనాన్ని దోచుకున్న మిల్లర్ల పాపం ఇంత కాలం పండిందనే చెప్పాలి. ప్రభుత్వం ఇచ్చిన వడ్లను తీసుకోవడం, వాటిని బియ్యంగా మార్చి ఇవ్వాల్సిన బాధ్యతను మర్చిపోయారు. ఉద్యోగులతో కమ్ముక్కై, కోట్లాది రూపాయలు బియ్యం పక్క దారి మళ్లించారు. కోట్లు కూడబెట్టుకున్నారు. ఇప్పుడు సమయం వచ్చింది. దాంతో అక్రమ మిల్లర్లు విలవిల లాడిపోతున్నారు. కుడితిలో పడ్డ ఎలుకల్లా కొట్టుకుంటున్నారు. దారి తెన్ను లేని పరిస్దితి ఎదురౌతుందని మిల్లర్లు కలలో కూడా అనుకోలేదు. ఎనమిదేళ్లుగా సాగుతున్న అరాచమే ఎల్లకాలం సాగించొచ్చన్న భ్రమల్లో బతికారు. ఒక్కసారి అదికార గణం రంగంలోకి దిగితే ఎలా వుంటుందో చూస్తున్నారు. పట్టపగలు చుక్కలు చూస్తున్నారు. ముందు నుంచి ఇలాంటి పరిస్దితి ఎదురైతే మిల్లర్లు కూడా ఇన్ని తప్పులు చేసే వారు. కోట్లకు కోట్లు వెనకేసుకునేవారు కాదు. ప్రభుత్వాన్నే ఎదిరించేంత ధైర్యం వారికి వచ్చేదికాదు. కుక్కిన పేనుల్లా వుండాల్సిన మిల్లర్లు అనకొండలై అందర్ని మింగే స్దాయికి చేరుకున్నారు. ప్రభుత్వాలను, అదికారులను శాసించే స్దాయికి చేరుకున్నారు. కాని ప్రభుత్వం ఒక్కసారి దృష్టిపెడితే కోలుకునే పరిస్దితి వుండదని గ్రహించలేకపోయారు. కొండలాంటి ప్రభుత్వాన్నే బెదిరిస్తే మొదటికే మోసం వస్తుందని ఇంత కాలానికి తెలుసుకున్నారు. కుమిలిపోతున్నారు. కుతకుతలాడుతున్నారు. కాని చేసేదేమీ లేక దిక్కులు చూస్తున్నారు. అదికారులకు చిక్కకుండా పారిపోతున్నారు. ఎవరికీ దొరక్కుండా దాక్కుంటున్నారు. కేసులకు భయపడిపోతున్నారు. ఈ భయం ముందే వుంటే బాగుండేది. పిడి యాక్టుల దాకా వస్తుందని ఊహించలేదు. పైగా తాము నాయకులం..మమ్మల్ని ఎవరు ఏం చేస్తారన్న ధీమాతో వున్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని తెలుసుకుంటున్నారు. కాని మిల్లర్లు మారుతారా? అన్న అనుమానం అందిరిలోనూ వుంది. మోసాలకు అలవాటు పడిన వాళ్లు ఊరికే వుంటారా? అని కూడా జనం చర్చించుకుంటున్నారు. ఇక అసలు విషయానికి వస్తే, మిల్లర్లకన్నా ఎక్కువ సివిల్ సప్లై ఉద్యోగుల్లో రైళ్లు పరుగెడుతున్నాయని కూడా చెప్పాలి. ఇంత కాలం పై స్థాయి అదికారులు కలుగ జేసుకుంటారని జిల్లా స్దాయి అదికారులు ఊహించలేదు. గతంలో ఇంత సీరియస్‌గా యాక్షన్‌లోకి దిగలేదు. లంచాలకు అలావాటు పడిన ఉద్యోగులు మిల్లర్లకు సంవత్సరాలుగా సాయం చేస్తూ వచ్చారు. ప్రభుత్వం కల్లు గప్పి, అబద్దాల లెక్కలు రాసి, లెక్కలు తారు మారు చేసి రికార్డులు సృష్టించారు. అందుకు పెద్దఎత్తున లంచాలు తింటూ పోయారు. మిల్లర్ల నుంచి పెద్దఎత్తున లంచాల తినడమే కాకుండా, ఉద్యోగులు తమ వ్యక్తిగత అవసరాల కోసం కూడా మిల్లర్ల నుంచి పెద్దఎత్తున ఇతరత్రా కూడా తిన్నారు. ఉద్యోగుల పిల్లల చదువులకోసమని, విదేశీపర్యటన కోసమని, శుభకార్యాల కోసమంటూ మిల్లర్ల నుంచి తినాల్సినంత తిన్నారు. అలా అదికారులు అక్రమాలు చేశారు. ఇలా మిల్లర్లు దోచుకుతిన్నారు. దాంతో ఇద్దరూ కలిసి ఇప్పుడు ఇరుక్కున్నారు. కాకపోతే ఏం జరిగినా మేం చూసుకుంటామని మిల్లర్లను నమించి, అదికారులు వాళ్లకు వత్తాసు పలుకుతూ పోయారు. అవినీతి అక్రమాలు జరగకుండా చూడాల్సిన ఉద్యోగులే మిల్లర్లను ప్రోత్సహిస్తూ పోయారు. వారికి వక్ర మార్గాలు నేర్పుతూ పోయారు. ఇప్పుడు ఇరుకుంటున్నారు. ఇలా అదికారులే మిల్లర్ల గుప్పిట్లోకి వెళ్లిపోయారు. దాంతో మిల్లులు వున్నా, లేకున్నా, అడిగినన్ని వడ్లు కేటాయిస్తూ పోయారు. దాంతో కొంత మంది మిల్లర్లు పెద్ద పెద్ద మిల్లర్లుగా చెలామణి అయ్యారు. మిల్లర్ల వ్యవస్ధకు నాయకులుగా అవతారాలెత్తారు. అదికారులను చెప్పు చేతుల్లో పెట్టుకొని వ్యవస్థను నిండా ముంచే దాకా తెచ్చారు. ఇప్పుడు అక్రమ మిల్లర్లను పట్టించలేక, పై స్థాయి అదికారుల ఆదేశాలు అమలు చేయలేక జిల్లా స్దాయి అదికారులు తలలు పట్టుకుంటున్నారు. మిల్లర్లను పట్టిస్తే వారి బాగోతాలన్నీ మిల్లర్లు చెప్పేస్తారు. ఎప్పుడు, ఎక్కడ ఎంతెంత ఇచ్చారన్న అణా పైసాతో సహా లెక్కల గుట్టు విప్పేలా వున్నారు. అధికారుల ఆదేశాలు పాటించకపోతే కొలువులకు ఎసరొచ్చేలా వుంది. ఉద్యోగుల జీవితాలు అడకత్తెరలో పోక చెక్కలా మారింది. ఎనమిదేళ్లుగా మిల్లర్లు అక్రమంగా బొక్కిన బియ్యాన్ని కక్కించే ప్రయత్నంలో ఉన్నతాదికారులున్నారు. మిల్లుల మీద దాడులు చేస్తున్నారు. ప్రతి గింజకు లెక్క చెప్పాలంటున్నారు. దాంతో పారిపోయే మిల్లర్లు పారిపోతున్నారు. అదికారులకు చిక్కకుండా, ఉద్యోగులను బెదిరిస్తున్నారు. ఆ మధ్య అక్రమ మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేసేందుకు మాజీ కమీషనర్ చవాన్ ఎంతో ప్రయత్నం చేశారు. అందుకోసం ఆదేశాలు జారీ చేశారు. జీవో సైతం విడుదల చేశారు. అప్పుడు మిల్లర్లు ఏకంగా కమీషనర్ చౌహాన్‌పై లేనిపోనివి చెప్పి, ట్రాన్స్ఫర్‌చేయించారు. ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ అండ్ ఎంక్వైరీ శాఖకు బదిలీచేసింది. ఇప్పుడు కొత్తగా వచ్చిన సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర మిల్లర్లపై చర్యలకు ఉప క్రమించారు. అందుకు విజిలెన్స్ అండ్ ఎంక్వైరీ సహాయంతో అక్రమ మిల్లర్ల మీద దాడులు చేయిస్తున్నారు. కమీషనర్‌గా చౌహాన్ వున్నప్పుడే మిల్లర్లు దారికి వస్తే బాగుండేది. ఇప్పుడు అటు సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇటు విజిలెన్స్ అండ్ ఎంక్వైరీ కమీషనర్ చౌహాన్ ఇద్దరూ రంగంలోకి దిగారు. మిల్లర్లుకు కంటి మీద కునుకులేకుండాపోయింది. అటు ఉద్యోగుల్లో, ఇటు మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. మిల్లర్లకు జైలు, ఉద్యోగులకు కొలువు పోతుందన్న భయం వారిని వెంటాడుతోంది. మిల్లర్లుకు సహకరించి, అక్రమాలకు పాల్పడిన అధికారులకు ఉద్యోగంతో పోవడమే కాదు, జైలు పాలు కావాల్సి వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఇంత కాలం మిల్లర్లు, ఉద్యోగులు కలిసి ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. సంవత్సరాల కొద్ది ఒకే చోట పాతుకపోయి మిల్లర్లతో సంబంధాలు నెరిపిన పాపానికి ఇప్పుడు శిక్ష తప్పని పరిస్దితి ఎదుర్కొంటున్నారు. అదికారులకు లంచాలు ఎరవేసి, చేయకూడని తప్పులు చేసిన మిల్లర్లు కూడా కటకటాలు లెక్క పెట్టాల్సి రానుంది. కోట్లు తిన్న చేతులతోనే ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయని అనుకోలేదు పాపం. అందుకే ఇప్పుడు ఆ పాపం పండింది.

**అవినీతి, అక్రమాల పుట్ట పగులుతోంది. ప్రభుత్వాన్ని మోసం చేసి, కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన మిల్లర్లపై నేటిధాత్రిలో త్వరలో వరుస కథనాలు...**

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

ఆదివారం 02-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 116 రూ॥ 6.00







# దేశంలో ఊపందుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన

- సీజేపీ విజయమే స్ఫూర్తి
- ప్రస్తుతం డిజిటల్ మీడియాలో 5.5 మిలియన్లకు పైగా ఫాలోవర్లు
- 1990నాటి మండల్ కమిషన్ వ్యతిరేక ఆందోళనతో పోలిక
- ఈ ఉద్యమంతో ప్రభుత్వ మనుగడకు ఎటువంటి ఇబ్బంది లేదు
- నాటి వీపీ సింగ్ ప్రభుత్వం పరిస్థితిలు ఇప్పటితో పోలిస్తే పూర్తి భిన్నం
- ఓటు బ్యాంకు రాజకీయాలే కారణం
- యువతను శాంతింపజేసే చర్యలు చేపట్టిన కేంద్రం
- నాడు రాజకీయ పార్టీలు చీలిపోయాయి
- పార్టీల మద్దతు లేకపోతు ఉద్యమ మనుగడ కష్టం
- నేడు ఆర్‌హెచ్‌ఏకు రాజకీయ పార్టీల మద్దతు శూన్యం
- సీజేపీకి విపక్షాల మద్దతు

హైదరాబాద్, నేటిధాత్రి:
భారతదేశంలో 'రిజర్వేషన్ హటావో ఆందోళన (ఆర్‌హెచ్ ఏ) పేరిట సామాజిక మాధ్యమాలలో మరియు క్షేత్రస్థాయిలో యాంటీ-రిజర్వేషన్ నిరసనలు వేగంగా ఊపందుకుంటున్నాయి. కాక్రోచ్‌జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నీట్ (నీట్) పేపర్ లీక్ నిరసనల అనంతరం, జనరల్‌కేటగిరీ యువత మరియు విద్యార్థులు ఈ సరికొత్త డిజిటల్ మరియు క్షేత్రస్థాయి ఉద్యమాన్ని తెరపైకి తెచ్చారు. కుల ప్రాతిపదికన కాకుండా కేవలం ప్రతిభ మరియు ఆర్థిక వెనుకబాటుతనంఆధారంగానే విద్యాసంస్థల్లో సీట్లు, ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. దరఖాస్తు ఫారమ్‌లు మరియు రోజువారీ ప్రభుత్వ ప్రక్రియల్లో 'కులం' అనే కాల మ్‌ను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. రిజర్వేషన్ ప్రయోజనాలను ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే పరిమితం చేయాలని, సంపన్న వర్గాలకు కోటాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్ల విధానం కొనసాగాలని పలు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు బలంగా వాదిస్తున్నారు. ఈ ఆందోళనలను నడుపుతున్న 'రిజ ర్వేషన్ హటావో ఆందోళన్' ప్రతినిధులు తమకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని, ఇది పూర్తిగా పౌరుల నేతఅత్వంలోని నిరసన అని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రస్తుతఓటు బ్యాంక్ సమీకరణాల దఅష్ట్యా ఈ యాంటీ-రిజర్వేషన్ డిమాండ్లకు బహిరంగంగా మద్దతు ఇవ్వడం లేదు. అయితే, ఇటీవలి విద్యార్థి ఉద్యమాలను మరియు పరీక్షల లీకేజీల అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో ఈ ఉద్యమ పేజీ కేవలం కొన్ని రోజుల్లోనే మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించు కుని దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. కేవలం ఆన్‌లైన్‌కే పరిమితం కాకుండా, మహారాష్ట్రలోని నాగ్‌పూర్ వంటి నగరాల్లో యువత భారీ ఎత్తున రోడ్లపైకి వచ్చి శాంతియుత ప్రదర్శనలు చేప ట్టారు. ఢిల్లీ, ముంబై మరియు బెంగళూరులలో కూడా చిన్నపాటి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని నిరుద్యోగులు మరియు విద్యార్థులలో కూడా మెరిట్ వర్సెస్ రిజర్వేషన్ అం శంపై సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన చర్చ నడుస్తోంది. అయితే, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక సంఘాలు రిజర్వేషన్ల రక్షణ కోసం ప్రతిఘటనకు సిద్ధమవుతున్నాయి.

## సీజేపీ నుంచి ప్రేరణ

ప్రస్తుతం సాగుతున్న 'రిజర్వేషన్ హటావో ఆందోళన (ఆర్‌హెచ్ ఏ) నిరసనలు ఖచ్చితంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) విజయవంతమైన వ్యూహాల నుండి ప్రేరణ పొంది రూపొందించినవే. దీనిని సామాజిక మరియు రాజకీయ విశ్లేషకులు "కాక్రోచ్ ఎఫెక్ట్" అని పిలుస్తున్నారు. అభిజీత్ ది ప్కే స్థాపించిన సీజేపీ, కేవలం ఒక సామాజిక మాధ్యమ (ఇన్‌స్టాగ్రామ్/ఎక్స్) పేజీగా ప్రారంభ మై... నీట్ పేపర్ లీకేజీలపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా వరకు వెళ్ళింది. అదే శైలిని అనుకరిస్తూ జనరల్ కేటగిరీ యువత 'రిజర్వేషన్ హటావో ఆందోళన్ (ఆర్‌హెచ్ ఏ) పేజీని తెరిచారు. సీజేపీ నిరసనలు ముగిసిన వెంటనే ఈ పేజీ కేవలం ఒకే వారంలో 5.5 మిలియన్ల (55 లక్షలు) కంటే ఎక్కువ ఫాలోవర్లను సాధించి సరికొత్త రికార్డు సఅష్టించింది. కేవలం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే కాకుండా, అలాగే ఢిల్లీలోని జంతర్ మంతర్, ఇతర నగరాల్లో క్షేత్రస్థాయి నిరసనలకు ఈ ఆర్‌హెచ్ ఏ వేదిక ప్రణాళికలు రచిస్తోంది. ఒక నిర్దిష్ట ప్రభుత్వ విధానాన్ని లక్ష్యంగా చేసుకుని యువతను ఏకం చేయవచ్చని సీజేపీనిరూపించడమే ఈ కొత్త ఆందోళనకు పెద్ద ప్రేరణ. అయితే ప్రేరణ పొందినప్పటికీ, ఈ రెండు ఉద్యమాల ఆశయాలు మరియు భావజాలాలు పూర్తి భిన్నమైనవి. సీజేపీ పరీక్షల లీకేజీలు, నిరుద్యోగం, మరియు జుడీషియల్ సంస్కరణలపై పోరాడిన ఒక వ్యంగ్యాత్మక రాజకీయ వేదిక. దళిత సామాజిక సంస్కర్త బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాలను ఇది గౌరవిస్తుంది. రిజర్వేషన్ హటావో ఆందోళన్ కుల ఆధారిత కోటాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ, కేవలం ప్రతిభ ఆధారంగానే అవకాశాలు ఉండాలని డిమాండ్ చేస్తున్న జనరల్ కేటగిరీ యువత వేదిక. సీజేపీ నిరసనల విజయం భారతదేశంలో "సోషల్ మీడియా ద్వారా ఒక పెద్ద వ్యవస్థను కదిలించవచ్చు" అనే నమ్మకాన్ని యువతలో పెంచింది. ఆ నమ్మకం మరియు వ్యూహాల ప్రేరణతోనే ఈ రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం ఇంత వేగంగా పుట్టుకొచ్చింది.

## మండల్ కమిషన్ వ్యతిరేక ఆందోళనతో పోలిక

ప్రస్తుత 'రిజర్వేషన్ హటావో ఆందోళన్' నిరసనలకు, 1990లో వి.పి. సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలో జరిగిన 'మండల్ కమీషన్ వ్యతిరేక ఉద్యమానికి' మధ్య భావోద్వేగ పరంగా గట్టి పోలిక లు ఉన్నాయి, అయితే వీటి వ్యూహాలు మరియు విస్తరణలో భారీ వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. 1990లో ఓబీసీ (ఓబీసీ) కోటాకు వ్యతిరేకంగా జనరల్ కేటగిరీ విద్యార్థులు ఎలాగైతే రోడ్లపైకి వచ్చారో, నేడు ఆర్‌హెచ్ ఏ ద్వారా కూడా అదే "ప్రతిభ దెబ్బతింటోంది" అనే వాదనను యువత గట్టిగా వినిపిస్తోంది. నాడు ఢిల్లీ విశ్వవిద్యాలయం మరియు ఐఐటీ విద్యార్థులు ఉద్యమానికి నాయకత్వం వహించారు. నేడు కూడా నీట్ మరియు ఇతర పోటీ పరీక్షలు రాసే విద్యార్థులే ఆర్‌హెచ్ ఏ వెనుక ప్రధాన శక్తిగా ఉన్నారు. నాటి విద్యార్థి రాజీవ్ గోస్వామి ఆత్మహత్యాయత్నం దేశాన్ని కుదిపేసింది. నేడు కూడా సోషల్ మీడియా వేదికగా నిరుద్యోగ యువతలో తీవ్రమైన ఆ క్రోశం, నిరాశ వ్యక్తమవుతున్నాయి. 1990లలో నిరసనలు రోడ్లపై హింసాత్మకంగా, బంద్‌లు మరియు ఆత్మబలిదానాలతో సాగాయి. కానీ నేటి ఆర్‌హెచ్ ఏ ఉద్యమం డిజిటల్-ఫస్ట్ మోడల్. ఇది కేవలం ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మిలియన్ల మందిని క్షణాల్లో ఏకం చేస్తోంది. నాడు ప్రభుత్వ నిర్ణయానికి (మండల్ నివేదిక అమలు) వ్యతిరేకంగా ఆందోళనలు జరిగాయి. కానీ నేడు విపక్షాల నిరసన ప్రణాళికలు, మరియు సీజేపీ వంటి సోషల్ మీడియా పొలిటికల్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రేరణతో, వ్యవస్థాగత మార్పు కోసం ఈ ఒత్తిడి పెరుగుతోంది. 1990 నాటికి కేవ లం ఎస్సీ, ఎస్టీలకే రిజర్వేషన్లు ఉ ండగా, కొత్తగా ఓబీసీలకు 27% కోటా ఇవ్వడం వివాదాస్పద మైంది. అయితే నేడు, ఇప్పటికే అమల్లో ఉన్న మొత్తం కుల ఆధారిత వ్యవస్థను మార్చాలని, ఆర్థిక ప్రాతిపదిక (ఈడబ్ల్యు ఎస్ తరహా) లేదా కేవలం మెరిట్ మాత్రమే ఉండాలని ఆర్‌హెచ్ ఏ డిమాండ్ చేస్తోంది.

## 1992 సుప్రీంకోర్టు తీర్పు పునాది

1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక 'ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' (మండల్ తీర్పు) నేటి భారతదేశ కోటా వ్యవస్థకు మరియు ప్రస్తుత ఆర్‌హెచ్ ఏ నిరసనలకు అత్యంత ప్రధానమైన చట్టపరమైన పునాది. ఈ తీర్పు ద్వారా విధించబడిన పరిమితులు నేటికీ రిజర్వేషన్ల పరిధిని గట్టిగా నియంత్రిస్తున్నాయి. దేశంలో మొత్తం రిజర్వేషన్ల శాతం 50% మించకూడదని సుప్రీంకోర్టు 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం స్పష్టం చేసింది. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు (అధికరణలు 14, 16) దెబ్బతినకుండా ఉండాలంటే జనరల్ కేటగిరీకి కనీసం 50% సీట్లు అందుబాటులో ఉండాలని పేర్కొంది. ప్రస్తుతం ఆర్‌హెచ్ ఏ ఉద్యమం కూడా ఇదే అంశాన్ని లేవనెత్తుతోంది. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 10% ఈడబ్ల్యుఎస్ కోటా వల్ల ఈ పరిమితి 60% కి చేరింది. దీనిపై చట్టపరమైన సవాళ్లు మరియు చర్చలు నడవడానికి ఇందిరా సాహ్ని తీర్పే మూలం. వెనుకబడిన తరగతులలో (ఓబీసీలు) ఆర్థికంగా, సామాజికంగా స్థిరపడిన ధనిక వర్గాలను 'క్రీమీ లేయర్' గా గుర్తించి, వారికి రిజర్వేషన్ ప్రయోజనాలనునిరాకరించాలని ఈ తీర్పులోనే ఆదేశించారు. ఆర్‌హెచ్ ఏ నిరసనకారుల ప్రధాన డిమాండ్ అ యిన "ఒకే కుటుంబం – ఒకే ప్రయోజనం" మరియు "సంపన్నులకు కోటాల నిలిపివేత" అనే అంశాలు ఇందిరా సాహ్ని కేసులోని క్రీమీ లేయర్ సూత్రానికి అనుగుణంగానే ఉన్నాయి. రిజర్వేషన్లు అనేవి కేవలం ప్రారంభ నియామకాలకు మాత్రమే పరిమితం కావాలని, ప్రభుత్వ ఉద్యో గాల పదోన్నతులలో రిజర్వేషన్లు ఇవ్వకూడదని కోర్టు తీర్పునిచ్చింది. తదనంతర కాలంలో పార్లమెంట్ రాజ్యాంగ సవరణల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో కోటాలు కల్పించినప్పటికీ, జనరల్ కేటగిరీ అభ్యర్థులు నేటికీ ఇందిరా సాహ్ని తీర్పును ఉటంకిస్తూ మెరిట్ ఆధారిత ప్రమోషన్ల కోసం పట్టుబడుతున్నారు. ఆర్టికల్ 335 ప్రకారం ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యం దెబ్బతినకుండా రిజర్వేషన్లు ఉండాలని కోర్టు నొక్కిచెప్పింది. ప్రస్తుత 'రిజర్వేషన్ హటావో ఆందోళన్' నిరసనకారులు కూడా ఇదే పరిపాలనా సామర్థ్యాన్ని మరియు ప్రతిభను ప్రధాన అస్త్రంగా చేసుకుని ఉద్యమిస్తున్నారు.

ఈ విధంగా, సుమారు మూడు దశాబ్దాల క్రితం నాటి ఇందిరా సాహ్ని తీర్పు, నేటి డిజిటల్ యుగంలో జరుగుతున్న ఆర్‌హెచ్ ఏ ఉద్యమానికి చట్టపరమైన దిక్సూచిగా పనిచేస్తోంది.

## పోటీ పరీక్షలపై ప్రభావం

'రిజర్వేషన్ హటావో ఆందోళన్' తీవ్రతరం కావడం వల్ల రాబోయే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పోటీ పరీక్షల నోటిఫికేషన్లపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా బలమైన ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా పరీక్షల నిర్వహణ తీరు, కటాఫ్ మార్కులు, మరియు నోటిఫికేషన్ల విడుదలలో కీలక మార్పులు చోటుచేసుకోవచ్చు. నీట్ పేపర్ లీకేజీల అనంతరం ఏర్పడిన సీజేపీ నిరసన లు, తదనంతరం వచ్చిన ఆర్‌హెచ్ ఏ ఒత్తిడి వల్ల ప్రభుత్వం సాంప్రదాయ ఆఫ్‌లైన్ పరీక్షల కంటే పూర్తి పారదర్శకమైన ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టేలా వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. పోటీ పరీక్షలను మరింత పటిష్ఠంగా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను రంగంలోకి దించింది. దీనివల్ల రాబోయే నోటిఫికేషన్లలో లీకేజీలకు తావులేకుండా కఠినమైన నిబంధనలు రానున్నాయి. రిజర్వేషన్ల అంశంపై దేశవ్యాప్తంగా తీవ్రమైన రాజకీయ, సామాజిక చర్చ నడుస్తుండటం వల్ల ప్రభుత్వం కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసే ముందు న్యా యపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త పడుతోంది. సుప్రీంకోర్టు ఇటీవలే కోటాల పున్హపరిశీలనపై కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో, ఉద్యోగాల భర్తీలో రోస్టర్ పాయింట్లను ఖరారు చేయడానికి నోటిఫికేషన్లు కొంతకాలం ఆలస్యం కావచ్చు. పరీక్షల్లో కేటగిరీల వారీగా కటాఫ్ మార్కుల లో ఉండే భారీ వ్యత్యాసాలపై ఆర్‌హెచ్ ఏ సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున గళం విప్పుతోంది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోటా పరిమితులను మరియు నిబంధనలను మరింత సరళీకఅతం చేయాలని, లేదా మెరిట్ శాతాన్ని పెంచాలనే డిమాండ్ల వల్ల భవిష్యత్తు పరీక్షల ఎంపికవిధానంపై తీవ్ర ప్రభావం పడవచ్చు. తెలంగాణ (టీజీపీఎస్సీ), ఆంధ్రప్రదేశ్ (ఏపీపీఎస్సీ) ని ర్వహించే గ్రూప్స్, డీఎస్సీ వంటి పరీక్షలపై అభ్యర్థులు మరింత అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంది. పరీక్షల లీకేజీలు లేదా కోటా వివాదాల కారణంగా గతంలో పరీక్షలు వాయిదా పడిన అనుభవాల దఅష్ట్యా, విద్యార్థి సంఘాలు భవిష్యత్తు నోటిఫికేషన్లను నిశితంగా గమనిస్తున్నాయి.

## కులం కాలమ్ తొలగింపు సాధ్యం కాదు

ప్రస్తుత చట్టపరమైన, రాజ్యాంగ నిబంధనల ప్రకారం పరీక్షా దరఖాస్తులలో 'కులం' కాలమ్‌ను పూర్తిగా తొలగించడం రాజ్యాంగబద్ధంగా సాధ్యం కాదు. ఒకవేళ అలా తొలగిస్తే, అది రాజ్యాం గం కల్పించిన సామాజిక న్యాయ సూత్రాలకు మరియు రిజర్వేషన్ల అమలుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 15(5) మరియు ఆర్టికల్ 16(4) ప్రకారం విద్యాసంస్థల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ , ఎస్టీ , ఓబీసీ వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేఅధికారం ప్రభుత్వానికి ఉంది. దరఖాస్తు ఫారమ్‌లో కులం కాలమ్ లేకపోతే, ఏ అభ్యర్థి ఏ వర్గానికి చెందినవారో గుర్తించడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. దీనివల్ల రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్‌విధానాన్ని అమలు చేయడం పూర్తిగా అసాధ్యంగా మారుతుంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం.. రిజర్వేషన్ ప్రయోజనం పొందాలనుకునే అభ్యర్థి నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఫార్మాట్ లోనే కులం సర్టిఫికేట్ సమర్పించడం తప్పనిసరి. ఒకవేళ అప్లికేషన్‌లోనే ఆ కాలమ్ తీసేస్తే, నిరూపణ ప్రక్రియ లోపించి అర్హులైన సామాజిక వర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంటుంది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన స్పష్టీకరణ ప్రకారం, రిజర్వ్‌డ్ కేటగిరీకి చెందిన అభ్యర్థులు జనరల్ కటాఫ్ కంటే ఎక్కువ మార్కులు సాధిస్తే, వారిని 'ఓపెన్ మెరిట్' సీట్లలోనే పరిగణించాలి. అభ్యర్థుల సామాజిక వర్గ వివరాలు దరఖాస్తులో స్పష్టంగా లేకపోతే, ఎవరు కోటా కిందకు వస్తారు, ఎవరు ఓపెన్ మెరిట్ కిందకు వస్తారనే వర్గీకరణ చేయడం రిక్రూట్‌మెంట్ బోర్డులకు క్లిష్టంగా మారు తుంది. ఇటీవల కొన్ని ఉన్నత న్యాయస్థానాలు మరియు కమిషన్లు (ఉదాహరణకు తమిళనాడు పోలీస్ కమిషన్ సిఫార్సులు) ఉద్యోగుల 'పనితీరు అంచనా ఫారమ్‌ల' నుండి కులం కాలమ్‌ను తొలగించాలని కోరాయి. ఎందుకంటే ప్రమోషన్లు లేదా సర్వీస్ అంచనాలలో వివక్ష జరగకూడ దు. అలాగే, జైలు రిజిస్టర్ల నుండి కులం కాలమ్‌ను తొలగించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ, ప్రారంభ ఉద్యోగ ఎంపిక/పరీక్షల ప్రక్రియకు ఇది వర్తించదు. ఆర్‌హెచ్ ఏ డిమాండ్ చేస్తున్నట్లుగా కులం లేని సమాజ స్థాపన ఆశయం మంచిదైనప్పటికీ, భారతదేశంలో ప్రస్తుత రాజ్యాంగ చట్టాలు అమల్లో ఉన్నంతవరకు మరియు కుల ఆధారిత రిజర్వేషన్లు కొనసాగుతున్నంతవరకు, పరీక్షా దరఖాస్తుల నుండి 'కులం' కాలమ్‌ను తొలగించడం చట్టపరంగా మరియు రాజ్యాంగబద్ధంగా వీలుపడదు.

## కేంద్రంపై ప్రభావం తక్కువ

ప్రస్తుత 'రిజర్వేషన్ హటావో ఆందోళన్' ఉద్యమం 1990ల నాటి వి.పి. సింగ్ ప్రభుత్వం కూలిపోయినంత తీవ్రమైన రాజకీయ సంక్షోభాన్ని కేంద్ర ప్రభుత్వంపై చూపే అవకాశం చాలా తక్కు వ. నాటి రాజకీయ పరిస్థితులకు, నేటి నరేంద్ర మోదీ నేతఅత్వంలోని ఎన్డీయే ) ప్రభుత్వ స్థిరత్వానికి మధ్య చాలా స్పష్టమైన తేడాలు ఉన్నాయి. నాటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కేవలం 143 సీట్లతో, బయటి నుండి బీజేపీ మరియు లెఫ్ట్ పార్టీల మద్దతుతో నడిచిన అత్యంత బలహీనమైన సంకీర్ణ ప్రభుత్వం. మండల్ నివేదిక అమలుతో దేశవ్యాప్తంగా చెలరేగిన అల్లర్లు, మరియు తదనంతరం బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో ఆ ప్రభుత్వం కేవలం 11 నెలల్లోనే కూలిపోయింది. ప్రస్తుత బీజేపీ నేతఅత్వంలోని ఎన్డీయే కూటమికి పార్లమెంట్‌లో స్పష్టమైన మెజారిటీ మరియుస్థిరత్వం ఉంది. సోషల్ మీడియాలో నిరసనలు తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ మనుగడకు ఎలాంటి రాజకీయ ముప్పు లేదు. మండల్ కమీషన్ సిఫార్సులను ప్రవేశపెట్టినప్పుడు దేశంలోని రాజకీయ పక్షాలు తీవ్రంగా చీలిపోయాయి. భారతదేశంలోని అధికార, ప్రతిపక్ష (కాంగ్రెస్ నేతఅత్వం లోని ఇండియా కూటమి) పార్టీలన్నీ ప్రస్తుతం రిజర్వేషన్ల కొనసాగింపునకు మరియు కుల గణనకు అనుకూలంగా ఉన్నాయి. దళిత, వెనుకబడిన తరగతుల ఓటు బ్యాంకును కోల్పోవడానికి ఏ ప్రధాన పార్టీ సిద్ధంగా లేదు. కాబట్టి ఆర్‌హెచ్ ఏ డిమాండ్లకు ఏ పెద్ద రాజకీయ పార్టీ బహిరంగంగా మద్దతు ఇవ్వడం లేదు, దీనివల్ల పార్లమెంట్‌లో ప్రభుత్వానికి సవాల్ ఎదురయ్యే అవకా శం లేదు.

ఆర్‌హెచ్ ఏ ఉద్యమం సామాజిక మాధ్యమాలలో (ఇన్‌స్టాగ్రామ్/ఎక్స్) మిలియన్ల మంది ఫాలోవర్లతో డిజిటల్ పరంగా చాలా బలంగా ఉంది. అయితే, ఇది నాటి మండల్ నిరసనల లాగా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికి, వీధికి పాకి హింసాత్మక క్షేత్రస్థాయి ఉద్యమంగా మారలేదు. ప్రభు త్వం కూడా యువతలో ఉన్న అసంతఅప్తిని గమనించి, పోటీ పరీక్షల్లో పారదర్శకత (నీట్ సంస్కరణలు) మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నిఘా వంటి వ్యవస్థాగత మార్పుల ద్వారాఅభ్యర్థులను శాంతింపజేసే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ ప్రభుత్వం ఈ నిరసనల ఒత్తిడికి తలగ్గి ఏదైనా నిర్ణయం తీసుకోవాలన్నా, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు (50% పరిమితి మరియు ఈడబ్ల్యుఎస్ కోటా గుర్తింపు) రాజ్యాంగబద్ధమైన అడ్డుగోడలుగా ఉన్నాయి. దీనివల్ల ప్రభు త్వంపై నేరుగా నింద వేసే అవకాశం నిరసనకారులకు తక్కువగా ఉంటుంది. ఆర్‌హెచ్ ఏ ఉద్యమం కేంద్ర ప్రభుత్వానికి సామాజిక మాధ్యమాలలో మరియు యువతలో కొంత ప్రతికూల వా తావరణాన్ని సఅష్టించగలదే తప్ప, 1990ల నాటి వి.పి. సింగ్ ప్రభుత్వం లాగా కేంద్ర ప్రభుత్వాన్ని పడగొట్టే లేదా తీవ్రమైన రాజకీయ సంక్షోభంలోకి నెట్టే అంతటి ప్రభావం చూపలేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



ప్రభుత్వరథ పత్రిక నెటిధాత్రి

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 02-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 116 రూ॥ 6.00



## తెలంగాణ కొత్త శిఖరాలకు చేరుతోంది: సీఎం రేవంత్

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2025–26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరి, ఏడాదిలోనే 10.23 శాతం వృద్ధి నమోదైందని వెల్లడించారు.

పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పన, పారదర్శక పాలనతోనే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. మహిళలు, రైతులు, యువత అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రానున్న రోజుల్లో తెలంగాణ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశంలో అత్యుత్తమ ఆర్థిక పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందన్నారు. ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపుతూ అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

'తెలంగాణ రైజింగ్' లక్ష్యంతో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సీఎం స్పష్టం చేశారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం




- భూ అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో స్టాంపులు–రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం

హైదరాబాద్, నేటిధాత్రి:

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,

## కాళేశ్వరం భద్రతే తొలి ప్రాధాన్యం

- ప్రజల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం: ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్ నిర్మాణ లోపాల వల్లే సమస్యలు



పెద్దపల్లి, నేటిధాత్రి:

కాళేశ్వరం ప్రాజెక్టు భద్రతే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టుల్లో నిర్మాణ లోపాలకు బీఆర్ఎస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆరోపించారు.

కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులు పటిష్ఠంగా ఉన్నాయని తెలిపారు. కాళేశ్వరం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని, ప్రజల ప్రయోజనాలు, ప్రాజెక్టు భద్రతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## మీ సేవలో చరిత్రాత్మక రికార్డు

### ఒక్కరోజులో 2.20 లక్షల లావాదేవీలు: శ్రీధర్ బాబు



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ మీసేవ సేవలు చరిత్రలో తొలిసారిగా ఒక్కరోజులో 2.20 లక్షల లావాదేవీలు నమోదు చేసి కొత్త రికార్డు సృష్టించాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

ఫ్యామిలీ కార్డు దరఖాస్తులతో పాటు పలు పౌర సేవలకు భారీ స్పందన లభించిందన్నారు. రోజుకు 70––80 వేల లావాదేవీల నుంచి 2.20 లక్షలకు చేరడం డిజిటల్ పాలన విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి సాంకేతిక అంతరాయాలు లేకుండా సేవలు అందించడం విశేషమన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందించడంలో మీసేవ కీలక వేదికగా మారిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పౌర సేవలను మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.





# ఉత్తరాంధ్ర.. ఇకపై ఉత్తమ ఆంధ్ర

- ఎయిర్‌పోర్టుకు నాడు కొబ్బరికాయ కొట్టాం... నేడు గుమ్మడికాయ కట్టాం




## భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ

- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో సాగునీటి అభివృద్ధికి 8 ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- వంశధార–గోదావరి నదుల అనుసంధానం చేపడతాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు: ప్రధాని

భోగాపురం, నేటిధాత్రి:

ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతోందని స్పష్టం చేశారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి భోగాపురం విమానాశ్రయం నాంది పలికిందని సీఎం పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు.

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమని అన్నారు.

ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వారేనని సీఎం గుర్తు చేశారు.

సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని తెలిపారు.

శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రధాని మోదీ సహకారంతో, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని తెలిపారు. వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగ అవకాశాలు వస్తాయని వెల్లడించారు.

ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని అన్నారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కల్పించి, స్టీల్ ప్లాంట్ పునర్వైభవానికి ప్రధాని సహకరిస్తున్నారని తెలిపారు.

మూడేళ్లలో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని సీఎం చెప్పారు. 65 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని, అందుకు నిధులు కేటాయించామని తెలిపారు.

ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార––గోదావరి నదుల అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు.

పర్యాటకం, ఫార్మా, అరుదైన ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణానికి కేంద్ర సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింపజేస్తామని తెలిపారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని సీఎం చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్‌లు దిగుతున్నాయని అన్నారు. అభివృద్ధిని అడ్డుకున్న వారు ప్రస్తుతం అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకత్వం అవసరమని చంద్రబాబు అన్నారు.

డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని అన్నారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాల ప్రభావం భారతదేశంపై పడకుండా చూడటంలో ప్రధాని మోదీ విజయవంతమయ్యారని అన్నారు.

వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న సమయంలో భారతదేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించడం దేశ ప్రజల అదృష్టమని సీఎం చెప్పారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లగల సామర్థ్యం ప్రధాని మోదీకే ఉందన్నారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. దేశ ప్రజలంతా ప్రధాని మోదీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుడిని చూడలేదని, "రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్" మోదీనేనని వ్యాఖ్యానించారు.

### ప్రధాని మోదీ పరిశీలన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు ప్రధానమంత్రికి వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని సీఎం చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని మోదీ ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి సభా వేదికకు ఓపెన్ టాప్ జీపులో చేరుకునే మార్గంలో గిరిజన మహిళలు, విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై సీఎం చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధాని నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు.

అనంతరం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు.

ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు.

వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక భాగస్వాములుగా ఉన్నారని ప్రధాని పేర్కొన్నారు. పెట్టుబడులు–ఉపాధి––అభివృద్ధి లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ప్రధాని వివరించారు. చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని ప్రశంసించారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం సింహద్వారం

### ప్రధానికి విమానాశ్రయ విశేషాలు వివరించిన రామ్మోహన్ నాయుడు



భోగాపురం, నేటిధాత్రి:

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ చూపనుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయ టెర్మినల్, ప్రత్యేక సదుపాయాలను ప్రధానికి వివరించారు.

"అవకాశాల కోసం ప్రపంచం వైపు చూసిన ఉత్తరాంధ్ర.. ఇప్పుడు ప్రపంచాన్ని ఆకర్షించే స్థాయికి చేరుకుంది" అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భోగాపురం ఏవియేషన్ హబ్‌గా మారి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు మార్గం చూపుతుందని తెలిపారు.



## అభివృద్ధి కోసమే 2024లో కూటమికి కృషి చేశా

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

భోగాపురం, నేటిధాత్రి:

రాష్ట్ర అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరమనే ఉద్దేశంతోనే 2024 ఎన్నికల్లో కూటమి కోసం కృషి చేశానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన అధ్యాయమని పేర్కొన్నారు.

"భోగాపురం విమానాశ్రయం వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదులు" అని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు.

## ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్‌బస్సు వచ్చింది

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం: లోకేష్



విశాఖపట్నం, నేటిధాత్రి:

భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రెక్కలు ఇచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు.

"ఎర్రబస్సు రాదు అన్న చోటకు ఎయిర్‌పోర్ట్ వచ్చింది.. ఏకంగా ప్రధాని మోదీ వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

భోగాపురం విమానాశ్రయం ప్రధాని మోదీ వికసిత్ భారత్ ఆలోచనలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు ప్రతిరూపమని తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం కాదని.. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే అభివృద్ధి కేంద్రమని పేర్కొన్నారు.

## బాలాజీలో యంగ్ ఇండియా కలినరీ ఛాంపియన్‌షిప్ వంటల పోటీలు



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మండలం లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 'యంగ్ ఇండియా కలినరీ ఛాంపియన్‌షిప్' వంటల పోటీలు నిర్వహించారు. 6 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం--2020, నైపుణ్య భారత కార్యక్రమానికి అనుగుణంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వంట విధానాలు, వంటగది పరిశుభ్రత, కత్తి వినియోగంలో భద్రత, ఆహార అలంకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల, ప్రాంతీయ, జాతీయ స్థాయిల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వంట నైపుణ్యాలతో పాటు ఆచరణాత్మక అనుభవం, పోషకాహారంపై అవగాహన, పరిశుభ్రత, ఆహార భద్రత, సృజనాత్మకత, జట్టు స్ఫూర్తిని పెంపొందించడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే ఆతిథ్య, పర్యాటక రంగాల్లో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సుమారు 100 రకాల ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన భారతీయ వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా.. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు.

## ఎస్ఐఆర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో గణన ఫారాల సమర్పణ గడువును ఎన్నికల సంఘం ఆగస్టు 10 వరకు పొడిగించిన నేపథ్యంలో ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, 2002 ఓటరు జాబితా ఆధారంగా అందిన గణన ఫారాలను పూర్తిచేసి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటు హక్కు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. మిగిలిన గణన ఫారాల సేకరణలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి బాధ్యులు సహకరించాలని కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన డ్రైవ్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో 'అరైవ్ అలైవ్' ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా రవాణా శాఖ అధికారి బరగడి శ్రీనివాస్ తనిఖీల్లో పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీటుబెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు, మోటారు వాహనాల తనిఖీ అధికారులు, రవాణా శాఖ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఎజెండా: బండారు యాదగిరి



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ తొలి కార్యవర్గ సమావేశం ఈ నెల 3న సదాశివపేటలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే సమావేశ ప్రధాన ఎజెండా అని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. అనిల్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్ పాల్గొన్నారు. గత నెల 9న నిర్వహించిన జిల్లా మహాసభ విజయవంతానికి సహకరించిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ హాజరవుతారని వెల్లడించారు. సమావేశంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు, నియోజకవర్గ స్థాయి కమిటీల ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని బండారు యాదగిరి కోరారు.

## కరివిరాల మోడల్ స్కూల్‌లో 153 మందికి ప్రవేశాలు



నడిగూడెం, నేటిధాత్రి: 2026--27 విద్యా సంవత్సరానికి నడిగూడెం మండలం కరివిరాల మోడల్ స్కూల్‌లో నూతనంగా 153 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా అడ్మిషన్ల పెరుగుదలకు సహకరించిన మండల విద్యాధికారి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందించి పాఠశాల మరింత అభివృద్ధి చెందేందుకు తోడ్పడాలని వారు కోరారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం వ్యాఖ్యలు ఖండనీయం

▶▶ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ డిమాండ్...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఖండించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు యువత మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంజనీర్లు దేశాభివృద్ధి, సాంకేతిక పురోగతి, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాలు, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న సమయంలో వాటిపై దృష్టి పెట్టకుండా విద్యార్థులపై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఇంజనీరింగ్ విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల వద్ద ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్, బక్కని వేణు యాదవ్, మల్యాల ప్రవీణ్, శశి, ప్రశాంత్, విష్ణు, అజయ్, వివేక్, ఋషి కుమార్, ఆదిత్య రామ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు తోటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

▶▶ వరికి బదులుగా తక్కువ నీటితో పండే పంటల సాగు చేయాలని సూచన...



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** తంగళ్లపల్లి మండలం మండపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం శనివారం రైతులు సాగు చేసిన పంటలు, కూరగాయల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె..
ఇటీవల కురిసిన స్వల్ప వర్షాలకు వరి నాట్లు వేయడానికి తొందరపడవద్దని సూచించారు. ప్రస్తుతం లభించిన నీటితో వరి సాగు ప్రారంభిస్తే చివరి దశలో నీటి కొరత ఏర్పడి పంట తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గింజ పాలు పోసుకుని గట్టిపడే సమయంలో నీరు అందకపోతే మొత్తం పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
వర్షపు నీటిని భూమిలోనే ఇంకేలా ఫార్మ్‌పాండ్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, కొర్రలు, కూరగాయల వంటి అరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కూరగాయల సాగు చేస్తున్న రైతులు సందరి శ్రీనివాస్, దానవీని పెద్దయ్య సాగు తోటలను ఆమె పరిశీలించి అభినందించారు. ప్రతి గ్రామంలో రైతులు కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని, "వరి వద్దు.. అరుతడి పంటలే ముద్దు'' అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంజీవ్, వ్యవసాయ విస్తరణ అధికారి గంగా, మండపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్, సీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని దుగ్గొండి మండలం గిర్నీబావిలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (తాడు) ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. తాడు మండల అధ్యక్షుడు బూర రామకృష్ణ గౌడ్, సీనియర్ నాయకుడు ఎలగందుల నరసింహరాములు జెండాను ఆవిష్కరించారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణానికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ ఉద్యమంలో ఆటో డ్రైవర్లు కీలకంగా పోరాడారని, వారి త్యాగాలను స్మరించుకునేందుకే ఆగస్టు 1న ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఉబర్, ఓలా, రాపిడో వంటి ఆన్‌లైన్ రవాణా వేదికలు, ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాడు కోశాధికారి పోషాలు, చాంద్ పాషా, శ్రీవర్ధన్, సందీప్, దేవేందర్, రాజు, చిరంజీవి, కృష్ణ, రాందాసు, దిలీప్, పొనకల్ అధ్యక్షుడు పెద్ద రాజు, సభ్యులు భాస్కర్, పి. దేవేందర్, సాంబాచారి, ముద్దునూరు అధ్యక్షుడు సురేష్, రంగాపురం అధ్యక్షుడు కట్టస్వామి, తిమ్మంపేట డ్రైవర్లు కొలిపాక సాంబయ్య, బొంత రమేష్, గదల అశోక్, కొనకటి ప్రశాంత్, బాపురావు, రాజేష్, రహీమ్‌తో పాటు వివిధ ఆటో అడ్డాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ల సస్పెన్షన్ ఎత్తివేయాలి



**కమలాపూర్, నేటిధాత్రి:** బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో బాలింతలు అస్వస్థతకు గురైన ఘటనలో నర్సింగ్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎలాంటి విచారణ లేకుండా సస్పెన్షన్ విధించడం సరికాదని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గా లోకేశ్వరి అన్నారు. తప్పులు జరిగితే ముందుగా విచారణ నిర్వహించి, అవసరమైతే మెమో జారీ చేయాలని, విచారణ లేకుండానే సస్పెన్షన్ విధించడం అన్యాయమని పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్ నిరసనకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మలుపుల వద్ద చెట్లు, పొదల తొలగింపు



**పరకాల, నేటిధాత్రి:** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని దామెర-ఒగ్లాపూర్ రహదారిలో ప్రమాదాల నివారణకు మూల మలుపుల వద్ద రహదారికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను శనివారం తొలగించారు. దామెర ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటిస్తూ, మలుపుల వద్ద అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని మర్రిపల్లి గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అన్నారు. దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామంలో శనివారం ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు రకాల మొక్కలను గ్రామస్థులకు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు ఎరుకల పద్మ, కుక్కముడి రాజేందర్, గాజు శివాజీ, ద్యాగం రాణి నర్సింగం, మహ్మదాపురం సొసైటీ డైరెక్టర్ పొన్నాల మహిపాల్, మాజీ సర్పంచ్ ఇటుకాల మనమ్మ, గ్రామస్థులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం ఘనంగా



▶▶ సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ డిమాండ్...

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, 50 ఏళ్లు నిండిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 6 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. రూ. 1,000 కోట్ల నిధులతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు అందించాలని, వాహన బీమా, ఫిట్‌నెస్ రుసుములను ప్రభుత్వం భరించాలని కోరారు. అలాగే మహాలక్ష్మి పథకం ప్రభావంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు జీవనభృతి కల్పించాలని, ఆటో వెల్ఫేర్ బోర్డు, ఆటో నగర్‌లు, ఇంటి స్థలాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కల్వాల అంజయ్యతో పాటు యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఆకుల నర్సయ్య, రవీందర్‌ల తండ్రి ఆకుల మల్లయ్య, అలాగే చిలుముల రమణాచారి, రాజమౌళిల తండ్రి చిలుముల శేఖరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శనివారం పరామర్శించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో నాయకులు మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మాజీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, సరిగొమ్ముల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించాలి



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బహుజన సంక్షేమ సంఘం నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మారపెల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలు, క్రమశిక్షణను కూడా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల మానసిక వికాసానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. పాఠశాలలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, రాత్రి వేళల్లో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారికి సూచించారు. కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి మారపెల్లి విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు మారపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువుల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

▶▶ మండల వ్యవసాయ అధికారి అందుబాటులో లేరని బీఆర్ఎస్ ఆరోపణ...



**చిట్యాల, నేటిధాత్రి:** ఖరీఫ్ సాగు సీజన్‌లో చిట్యాల మండలంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారానికి మండల వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండడం లేదని విమర్శించారు. కొంతమంది ఎరువుల వ్యాపారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని మండలంలోని ఎరువుల దుకాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకో వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికుల బంద్ విజయవంతం



**పరకాల, నేటిధాత్రి:** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 26 నుంచి ఆగస్టు 1 వరకు చేపట్టిన బంద్ విజయవంతమైందని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. బంద్‌కు సహకరించిన ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు సమ్మెను ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. బంద్ విజయవంతానికి సహకరించిన ఆర్డీవో, తహసీల్దార్, పోలీసు, కార్మిక శాఖ అధికారులు, మీడియా ప్రతినిధులు, గృహ నిర్మాణ యజమానులు, భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పసుల అన్నస్వామి, ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి మహేందర్, ఉపాధ్యక్షుడు బొచ్చు రమేష్, బొట్ల జయపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ వేణుగోపాల చారి, ఏంజాల రాజు, వావిలాల పురుషోత్తం, కడప కుమార్, బొచ్చు రఘుచందర్, రాసమల్ల శంకర్, బోట్ల ఆనందం, గూడెల్లి పైడి, ఇనుగాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో ఘనంగా ఆషాఢ గోరింటాకు సంబరాలు



**కోదాడ, నేటిధాత్రి:** గుడిబండ గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శనివారం వార్డు కౌన్సిలర్లు ఓరుగంటి రమాదేవి, పోనగల్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతులకు గోరింటాకు పెట్టించుకుని వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. అనంతరం గౌరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ పి. సంఘమని నాగేశ్వర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామపంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పి. సంఘమని నాగేశ్వర్, ఎంపీడీవో మంజుల ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, రహదారులు, వీధిదీపాలు, డ్రైనేజీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్య లోపాలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ పి. సంఘమని నాగేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తమ లక్ష్యమని, గ్రామసభలో వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ఐ క్రాంతికుమార్ పటేల్ మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దొంగతనాలు, అక్రమ మద్యం తయారీ, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో సామూహిక భోజనం చేసిన గ్రామ సర్పంచ్

▶▶ ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన...



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం గోవిందాపూర్ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గ్రామ సర్పంచ్ దాసి స్వాతి--శ్రావణ్ కుమార్ శనివారం సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి సామూహిక భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువు, ఆరోగ్యం, వసతి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన సర్పంచ్, విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ప్రజలకు అందుబాటులో రేషన్ సేవలు



## కౌన్సిలర్ నవీన్ నాయక్

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలోని పర్ష నాయక్ తండా గ్రామంలో రేషన్ సబ్-సెంటర్‌ను ఈరోజు 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బానోత్ నవీన్ నాయక్ మాట్లాడుతూ, ఈ రేషన్ సబ్-సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. ఇకపై గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ గ్రామంలోనే రేషన్ సరుకులను పొందే అవకాశం కలగడం సంతోషకరమని అన్నారు. ఈ సబ్-సెంటర్ మంజూరు, ఏర్పాటు కోసం సహకరించిన గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్,సొసైటీ డైరెక్టర్ అజ్మీరా శంకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు కొర్ర రాజ్ కుమార్, బానోత్ విజయ్ కుమార్, అలాగే రేషన్ డీలర్ తిరుపతి రెడ్డి సేవలను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ సేవలు అందించడంలో ఈ సబ్-సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామ అభివృద్ధికి ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అజ్మీరా శంకర్ నాయక్, ఏపీ మాజీ జీసీసీ డైరెక్టర్ కొర్ర రాజన్న, మాజీ సర్పంచ్ బానోతు గాంధీ, రేషన్ డీలర్ తిరుపతి రెడ్డి, నాగుర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కొర్ర రాంలాల్, రిటైర్డ్ టీచర్ కొర్ర శంకర్, కొర్ర ఓంకార్, కొర్ర రాహుల్, కొర్ర సాంబయ్య, కొర్ర రాజేందర్, బానోతు హర్సింగ్, బానోతు దంజా, కొర్ర క్రాంతి కుమార్, కందికొండ సురేష్, కొర్ర రాజశేఖర్, కొర్ర రవీందర్, కొర్ర కిషన్, కొర్ర చేతన్, కొర్ర రాజ్ కుమార్, కొర్ర రవి, కొర్ర రంజీ, కొర్ర వీరన్న, కొర్ర రానియా, కొర్ర పకలియా, వంకుదోత్ తేజ, కొర్ర పద్మ, బానోతు మనోహర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నేటిధాత్రి కథనానికి స్పందన.. ఆశ్రమ పాఠశాల తనిఖీ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాముత్తారం మండలం మాదారం ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన భోజనం, కనీస వసతుల లేమిపై నేటిధాత్రిలో ప్రచురితమైన కథనానికి ఐటీడీఏ అధికారులు స్పందించారు. శనివారం ఐటీడీఏ అధికారి శివకృష్ణ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన వార్డెన్‌గా రమేష్‌కు బాధ్యతలు అప్పగించారు. సమస్యలపై అధికారులు వెంటనే స్పందించడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ నేటిధాత్రి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఐడీఓసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రు పాలు ఇవ్వడం తల్లి అందించే తొలి అమూల్యమైన కానుక అని అన్నారు. ఈ ఏడాది "సుస్థిరమైన జీవితం ప్రారంభానికి తల్లిపాలు-- ఫలితాలను ఇచ్చే చర్యలను మరింత బలోపేతం చేయడం" అనే అంశంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం తగిన పోషకాహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఎంహెచ్‌వో డా. మధుసూదన్, డీపీఆర్‌వో శ్రీనివాస్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారికి తక్షణ మరమ్మతులు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం సాధనపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారిపై గుంతలు ఏర్పడి పాఠశాల బస్సులు, విద్యార్థులు, గ్రామస్థులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామస్థులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. రహదారిపై కంకర, డస్ట్ వేయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాఠశాల బస్సులు, అత్యవసర సేవల వాహనాలు, ఇతర వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న పోలీసులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# బురదతో నిండిన సర్వీస్ రోడ్డుపై ఎస్పీ ఆగ్రహం



**▶▶తక్షణ మరమ్మతులకు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు...**

**జడ్చర్ల, నేటిధాత్రి:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి-44పై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను జిల్లా ఎస్పీ డి. జానకి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఫ్లైఓవర్‌కు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లపై బురద, గుంతలను గమనించిన ఆమె కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే గుంతలను పూడ్చి సర్వీస్ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేసి రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని, పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పరిశీలనలో సీఐ మహేష్, ఎస్ఐ నరేందర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ జోక్యంతో సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**▶▶వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....**



**వరంగల్, నేటిధాత్రి:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1 నుంచి 7 వరకు) జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు, మీడియా నోట్, కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఇటీవల సూపర్వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి గుర్తించిన లోపాలను పరిశీలించి, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, గుర్తించిన ప్రతి లోపాన్ని నిర్దిష్ట గడువులోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిపాలు ప్రతి శిశువుకు మొదటి హక్కు, సంపూర్ణ పోషకాహారమని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ సూపర్వైజర్లు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి ఆరు నెలల లోపు శిశువుల తల్లులు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ సరైన కౌన్సెలింగ్ అందించాలని, కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో ప్రసవించిన ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాలు, వార్డుల్లో అవగాహన సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సీడీపీఓలు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**▶▶విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు అందజేయాలని వై. నరోత్తం డిమాండ్...**



**జహీరాబాద్, నేటిధాత్రి:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు ఒరిజినల్ విద్యా సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక కళాశాలలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ కొందరు కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం వల్ల వారి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేసిన కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ సాగుతోనే నష్టాలను తగ్గించుకోవచ్చు

## వ్యవసాయ అధికారి రజిని



**కోదాడ, నేటిధాత్రి:** మండలంలోని గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఎల్‌నీనో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రజిని మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. బిందు, తుంపర సేద్యం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించాలని, దుక్కి దున్ని నేలలో తేమ నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు వివరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య చేతుల మీదుగా ఆరుతడి పంటల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ పిచ్చయ్య, గ్రామ రైతులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన అవసరం

**▶▶చట్టాలు, మంచి అలవాట్లపై పిల్లలకు అవగాహన కల్పించాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య....**




**మంచిర్యాల, నేటిధాత్రి:** బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య అన్నారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు వారి హక్కులు, చట్టాలు, మంచి అలవాట్లు, చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ప్రభావంతో పిల్లలు దారి తప్పే అవకాశాలు ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక జువెనైల్ పోలీసు విభాగం పనిచేస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలని, బాలల హక్కులు, జువెనైల్ జస్టిస్, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. బాల కార్మికులను గుర్తించి విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డీసీపీ ఎ. భాస్కర్ మాట్లాడుతూ.. బాలల భద్రతలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, సోషల్ మీడియా ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామ్ మోహన్ రెడ్డి, న్యాయాధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



**▶▶అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి సంఘాల పిలుపు...**

**గుండాల, నేటిధాత్రి:** ఆగస్టు 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీలు, ఆదివాసి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలిండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వాగబోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ.. 1994 నుంచి ప్రతి ఏడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండాల మండల కేంద్రంలో జరిగే వేడుకలకు ఆదివాసీలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఆదివాసీల రక్షణ కోసం ఉన్న 1/70 చట్టం, పీసా చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఆదివాసీల భూములు, హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిజమే

**▶▶సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్...**




**పరకాల, నేటిధాత్రి:** పెట్టుబడిదారీ విధానం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక సంక్షోభాలకు కారణమవుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే సోషలిజమే ప్రత్యామ్నాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు. శనివారం పరకాలలో ప్రారంభమైన సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి, అమరుడు కామ్రేడ్ రౌతు మనోహర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. శిక్షణ తరగతుల్లో "వర్గాలు--వర్గపోరాటాలు" అంశంపై సీపీఎం రాష్ట్ర నాయకుడు ముడ్ శోభన్ నాయక్ బోధించారు. కార్యక్రమానికి బొట్ల చక్రపాణి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కే. లింగయ్య, పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు గాదె రమేష్, బొచ్చు ఆదాం, జి. మహేందర్, బి. నారాయణ, ప్రమోద్, దాసరి అనిత, శనిగారపు సంధ్య, రౌతు శ్రీలత, చరణ్ మోహన్, ఏసుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**▶▶ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవంలో నాయకుల డిమాండ్....**

**నస్పూర్, నేటిధాత్రి:** ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సీసీసీ ఎక్స్‌రోడ్డు కూడలిలో ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, మిఠాయిల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం రూ. 1,000 కోట్ల నిధులతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందించాలని, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా, పట్టణ ఆటో యూనియన్ల నాయకులు, వివిధ ఆటో అడ్డాల ప్రతినిధులు, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాభదాయకమైన వ్యవసాయంగా పట్టుపరిశ్రమ చేపట్టాలి

**▶▶జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద...**



**వరంగల్, నేటిధాత్రి:** పట్టుపరిశ్రమను లాభదాయకమైన అనుబంధ వ్యవసాయంగా చేపట్టి రైతులు స్థిరమైన ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. సెంట్రల్ సిల్క్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన "మేరా రేషమ్--మేరా అభియాన్ 2.0" జిల్లా స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యీకరణపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్‌పామ్ తోటల్లో మల్బరీని అంతర పంటగా సాగు చేయడం, సేంద్రీయ పద్ధతుల్లో మల్బరీ సాగు, పూల పంటలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్‌పాండ్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్, ఎగుమతి హబ్ సౌకర్యాలను వినియోగించుకుని పట్టు ఉత్పత్తులకు విలువ జోడించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకానికి అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్రవేత్తలు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, సెరికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

**▶▶పరకాలలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం**



**పరకాల, నేటిధాత్రి:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం పరకాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ సింధు రాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమని, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి (సూపరింటెండెంట్) డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ విక్రమ్, డైటీషియన్ తిరుపతి, వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**▶▶జెన్‌కో వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకోవాలి: ఏఐటీయూసీ...**




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బొగ్గు బ్లాకను సింగరేణి సంస్థకే కేటాయించాలని ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడారు. పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి భవిష్యత్తుకు కీలకమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, సంస్థ మనుగడ దీనిపైనే ఆధారపడి ఉందన్నారు. జెన్‌కోను వేలంపాట ప్రక్రియలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని, బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయించాలని కోరారు. సింగరేణిని బలహీనపరిచే చర్యలను ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చైతన్య మోడల్ హైస్కూల్‌లో ఘనంగా రైన్ డే వేడుకలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని చైతన్య మోడల్ హైస్కూల్‌లో శనివారం రైన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల రెయిన్‌కోట్లు, గొడుగులు, రెయిన్ బూట్లతో ఆకట్టుకోగా, వర్షాకాలానికి సంబంధించిన చిత్రలేఖనాలు, కళాత్మక నమూనాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటిచెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ యుగేందర్, వైస్ ప్రిన్సిపాల్ ఫారహా, హాస్టల్ ఇన్‌చార్జి సౌమ్య రెడ్డి విద్యార్థులను అభినందించారు. వర్షాకాలంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మహేష్ విజయం




**మెట్‌పల్లి, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏనుగుల మహేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా శనివారం మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు మహేష్‌ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఎన్నికల్లో విజయం సాధించిన మహేష్‌కు మెట్‌పల్లి పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## నాలాలో గల్లంతైన వృద్ధుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

**గాలింపు చర్యలు వేగవంతం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్....**



శేరిలింగంపల్లి, నేటిధాత్రి: కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ నాలాలో గల్లంతైన వృద్ధుడు బాలయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ శనివారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ నాయకులు వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బాలయ్య గల్లంతై ఐదు రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను వేగవంతం చేసి వృద్ధుడి ఆచూకీని త్వరగా గుర్తించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకుని తగిన పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నియోజకవర్గ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి యువతకు క్షమాపణ చెప్పాలి

**బీజేవైఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం...**



భూపాలపల్లి, నేటిధాత్రి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని మంజునగర్‌లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓరుగంటి భగవాన్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ యువతను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువత కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గణపతి, సురేష్, వంశీ, సంతోష్, రాజేష్, దేవేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీపతి బాపూరావు బాధ్యతల స్వీకరణ



జైపూర్, నేటిధాత్రి: జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు శనివారం జైపూర్ ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన జి. సత్యనారాయణ గౌడ్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శ్రీపతి బాపూరావును శాలువాతో సన్మానించి, పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మెట్‌పల్లి, నేటిధాత్రి: మెట్‌పల్లి మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తున్న కాంపెల్లి పోచయ్య (57) ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందారు. శనివారం ఆయన కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, మృతుడి భార్య లక్ష్మికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మున్సిపల్ కార్మిక సంఘం తరపున తోటి కార్మికులు మరో రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ జవాన్ ముజీబ్, నరేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, అనిల్, యు. శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేము గద్దెనెక్కించాం.. దించగల సత్తా కూడా ఉంది

**చైర్మన్‌కు ఎంఐఎం ఇన్‌చార్జి అత్తర్ అహ్మద్ హెచ్చరిక...**



జహీరాబాద్, నేటిధాత్రి: జహీరాబాద్ మున్సిపల్ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి రాజుకుంది. తమ మద్దతుతో చైర్మన్ పదవి చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ యూనూస్ తమను విస్మరిస్తున్నారని ఎంఐఎం జహీరాబాద్ ఇన్‌చార్జి అత్తర్ అహ్మద్ ఆరోపించారు. 8వ వార్డు కౌన్సిలర్ సోనీ ఇర్మియా ఆధ్వర్యంలో వార్డులో పర్యటించిన అత్తర్ అహ్మద్, అక్కడి సమస్యలను పరిశీలించారు. బురద రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాల సమస్యలు, పేదల ఇబ్బందులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఐఎం కౌన్సిలర్ల మద్దతుతోనే మహమ్మద్ యూనూస్ చైర్మన్ అయ్యారని, ప్రస్తుతం తమ వార్డుల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. "మేము గద్దెనెక్కించాం.. అవసరమైతే గద్దె నుంచి దించే సత్తా కూడా మాకు ఉంది. చైర్మన్ ప్రజలందరి వార్డులను సమానంగా చూడాలి" అని హెచ్చరించారు. 8వ వార్డులో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముట్టడి, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోనీ ఇర్మియా, ఎంఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మొహియుద్దీన్ ఘోరి, ఫయాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ దుష్ప్రచారం



**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ఆరోపణ.**

రామకృష్ణాపూర్, నేటిధాత్రి: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు దుబ్బపల్లి ప్రాంతంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న జాతీయ రహదారి--363 సర్వీస్ రోడ్డు, కల్వర్టును మంత్రి వివేక్ పరిశీలించిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి వివేక్ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు సూచనలు చేశారని తెలిపారు. ఈ విషయాన్ని పక్కనపెట్టి రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను గుర్తించాలని శ్రీనివాస్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొట్టే సుధాకర్, యాకూబ్ అలీ, పల్లె రాజు, స్థానిక కౌన్సిలర్ గుర్రం శ్రీనివాస్, కౌన్సిలర్లు భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పొలం సత్యం, పోగుల లచ్చులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల ఈఈ కల్లెపు కిరణ్ గౌడ్‌కు ఘన సన్మానం



హనుమకొండ, నేటిధాత్రి: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ జాతీయ రహదారుల విభాగం హనుమకొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కల్లెపు కిరణ్ గౌడ్‌ను శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ కమిటీ సభ్యులు శనివారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువా కప్పి కిరణ్ గౌడ్‌కు అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, మార్క రవి గౌడ్, జూలూరు రంజిత్ కుమార్ గౌడ్, కూనూరు రంజిత్ గౌడ్, నకిరేకంటి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జైలు భరో



నర్సంపేట, నేటిధాత్రి: రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 10న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కోరబోయిన కుమారస్వామి పిలుపునిచ్చారు. నర్సంపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన మూడు సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్రం విఫలమైందన్నారు. ఎరువులపై రాయితీలు తగ్గిస్తూ రైతులపై అదనపు భారం మోపుతోందని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం సందర్భంగా పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను దెబ్బతీసేలా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందని, వ్యవసాయ కూలీల ఉపాధిని దెబ్బతీసే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించే జైలు భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నర్సంపేట మండల నాయకులు కత్తి పెద్ద కట్టయ్య, పెండ్యాల సారయ్య, భషిక మొగిలి, బి. మలహల్‌రావు, జింకల చంద్ర మొగిలి, పతకాల బాబు, కమతం వెంకటేశ్వర్లు, విజయ, స్వప్న, అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాతికేళ్ల సేవకు గణపతి విష్ణువర్ధన్ రాజుకు ఘన సన్మానం



మల్లాపూర్, నేటిధాత్రి: మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి గణపతి విష్ణువర్ధన్ రాజ్ విద్యుత్ సంస్థలో వివిధ సబ్‌స్టేషన్లలో ఆపరేటర్‌గా 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సందర్భంగా 327 కార్మిక సంఘం యూనియన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూ, విష్ణువర్ధన్ రాజ్ వివిధ సబ్‌స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రైతులు, విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి పై అధికారుల ప్రశంసలు పొందారని అన్నారు. తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా తపనతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి వేణుగోపాల్, నరహరి, జలపతి, శివ, లక్ష్మణ్, వెంకటేష్, దిలీప్, శ్రీనివాస్, దేవేందర్, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, నేటిధాత్రి: భారీ వర్షాల నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిమట్టం, ప్రాజెక్టు పరిస్థితిని పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల, ఆహార--పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌తో పాటు అధికారులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

## గోరింటాకు వేడుకలో ఎస్ఆర్ వొకేషనల్ విద్యార్థినుల సందడి



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ వొకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలలో గోరింటాకు (మెహందీ) ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థినులు అందమైన మెహందీ డిజైన్లతో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారు. ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు. దీంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్ మాట్లాడుతూ గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐక్యత, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, డైరెక్టర్ కొయ్యడి సరళ, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, అధ్యాపకులు వరంగంటి సందీప్, వరంగంటి శ్వేత, శతారసి కుమార్, జి. హరిబూషణ్, బి. వెంకన్న, ఎన్. రమేష్‌నాయక్, డి. నాగేష్, ఎస్.కె. నజీమా తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పాల్గొన్న విద్యార్థినులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



నస్పూర్, నేటిధాత్రి: నస్పూర్‌లోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్‌లో శనివారం గ్రీన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కల సంరక్షణ, నీటి పొదుపు, విద్యుత్ ఆదా, నేల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న మాట్లాడుతూ చెట్లు మానవ జీవితానికి ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేతన సవరణ వెంటనే ప్రకటించాలి



సిరిసిల్ల, నేటిధాత్రి: ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఆరు కరవు భత్యాలను విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. జీవో 25ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దుమాల రమానాథ్‌రెడ్డి, కార్యదర్శి విక్కుర్తి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



మెట్‌పల్లి, నేటిధాత్రి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు మెట్‌పల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని బేయర్షాబా మిషన్ ఆసుపత్రిలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడుతూ, శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, తల్లి--బిడ్డ ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన జాగ్రత్తలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏఫ్షిబా, సూపర్‌వైజర్ ప్రతిభ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, లక్ష్మి, నజీమా, వనజ, సుమతో పాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## 35వ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ



సిరిసిల్ల, నేటిధాత్రి: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని 35వ వార్డులో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరుకున్న మురికి కాలువ సమస్యను స్థానిక కౌన్సిలర్ బత్తుల రమేష్ దృష్టికి తీసుకురావడంతో రూ.3 లక్షల జనరల్ ఫండ్ కేటాయించి మురికి కాలువ, కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే సుందరయ్య నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో రూ.2 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, ఎలుక వెంకటేశం, మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, రిక్కమల్లె సంపత్, బత్తుల వనజ, మున్సిపాలిటీ డీఈ వాణి, వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హామీలు కాదు.. తక్షణ చర్యలే మా సంకల్పం



**మదీనగూడలో వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జగదీశ్వర్ గౌడ్ చర్యలు**

శేరిలింగంపల్లి, నేటిధాత్రి: ప్రజల సమస్యలకు కేవలం హామీలు ఇవ్వడం కాకుండా తక్షణ చర్యలు చేపట్టి పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మదీనగూడలోని ఉజ్వల సదన్, పోట్లపల్లి రెసిడెన్సీ ప్రాంతాల్లో వీధి దీపాల కొరత, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలపై స్థానికుల ఫిర్యాదుతో శనివారం ఆయన కాలనీల్లో పర్యటించారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ ముదిరాజ్, కట్ల శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, భరత్, సాయి యాదవ్, చంద్రమౌళి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమం



తంగళ్లపల్లి, నేటిధాత్రి: తంగళ్లపల్లి మండల సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సౌజన్య మాట్లాడుతూ ముర్రుపాలు, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలు శిశువుల ఎదుగుదల, ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని, అనారోగ్యాల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. బిడ్డకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. అలాగే మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు కే. పద్మ, ఆర్. శారద, ఆశా కార్యకర్తలు ఈ. లక్ష్మి, మానస, ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వివక్ష చూపుతున్నారు:



**ఎంఐఎం కౌన్సిలర్ సోనీ ఇర్మియా....**

జహీరాబాద్, నేటిధాత్రి: మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యునుస్ తమ వార్డు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఎంఐఎం కౌన్సిలర్ సోనీ ఇర్మియా ఆరోపించారు. ఎంఐఎం జహీరాబాద్ అధ్యక్షుడు అతర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహియుద్దీన్ గౌరీతో కలిసి వార్డులో పర్యటించి సమస్యలను పరిశీలించారు. వార్డులో వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వర్షాలకు రోడ్లు బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే నిధులు కేటాయించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ



**మంచిర్యాల, నేటిధాత్రి:** తల్లిపాలే శిశువుకు సంపూర్ణ రక్షణ, ఉత్తమ పోషకాహారమని గోసేవ మండల్ డివిజన్ కార్పొరేటర్ బొట్ల అనిత అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని గోసేవ మండల్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బాలామృతం, బాలామృతం ప్లస్, కోడిగుడ్లు పంపిణీ చేశారు.పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగిస్తూ వయస్సుకు తగిన అదనపు పోషకాహారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఐకేపీ ఆర్‌పీ నజ్రీన్, వార్డు అధికారి సౌమ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులే లక్ష్యం



▶▶ గాజులరామారంలో రూ.2.02 కోట్లతో సీసీ రోడ్ల పనులు....

**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని బీఆర్‌ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.గాజులరామారం డివిజన్ పరిధిలోని పెద్దమ్మ నగర్ బస్తీలో రూ.1.12 కోట్లు, అయ్యప్ప కాలనీలో రూ.90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైన నేపథ్యంలో శనివారం ఆయన అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.ఇప్పటికే పెద్దమ్మ నగర్‌లో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, వీధి దీపాల వంటి సదుపాయాలు కల్పించామని, త్వరలో సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్ది కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కావ్య



**నల్లబెల్లి, నేటిధాత్రి:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల వరంగల్ ఎంపీ కడియం కావ్య సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ కావ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి నల్లబెల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## గడువులోగా కోర్టు భవన నిర్మాణం పూర్తి చేయాలి



▶▶ రూ.82 కోట్ల నూతన కోర్టు సముదాయ పనుల పరిశీలన...

**సిరిసిల్ల, నేటిధాత్రి:** కోర్టు భవన నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాం అధికారులను ఆదేశించారు.సిరిసిల్ల పర్యటనలో భాగంగా శనివారం ఆయన రూ.82 కోట్లతో నిర్మిస్తున్న నూతన కోర్టు సముదాయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పురోగతి, పూర్తయిన పనులు, మిగిలిన పనుల వివరాలను ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనుల వేగం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా జస్టిస్ తుకారాంకు జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి. పుష్పలత, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె స్వాగతం పలికారు.కార్యక్రమంలో న్యాయమూర్తులు, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నల్లచెరువుకు మహర్దశ

### హైడ్రా పునరుద్ధరణతో జలకళ

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఒకప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు నీటితో కళతప్పిన ఉప్పల్ నల్లచెరువు ఇప్పుడు వర్షపు నీటితో కళకళలాడుతోంది. హైడ్రా చేపట్టిన సమగ్ర పునరుద్ధరణ పనుల ఫలితంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువు మళ్లీ జీవం పోసుకుంది.హైడ్రా వరద నీరు చెరువులోకి చేరేలా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయగా, మురుగు నీరు చేరకుండా ప్రత్యేక బైపాస్ కాలువను నిర్మించింది. దీంతో వరద నీరు సురక్షితంగా చెరువులోకి చేరుతుండగా, ఎగువ ప్రాంతాల్లో ముంపు సమస్యలు గణనీయంగా తగ్గాయి.పునరుద్ధరణలో భాగంగా 10 ఎకరాలకు పైగా ఆక్రమణలను తొలగించి, చెరువు విస్తీర్ణాన్ని దాదాపు 70 ఎకరాలకు పునరుద్ధరించారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోంది.నాచారం చెరువు, పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు చేరేలా రెండు ఇన్‌లెట్లను నిర్మించారు. చెరువు నిండిన తర్వాత అదనపు నీరు మూసీ నదిలోకి వెళ్లేలా ఆధునిక ఔట్‌లెట్‌ను ఏర్పాటు చేశారు.వాకింగ్ ట్రాక్, బలమైన ప్రధాన కట్ట, చిన్నారుల ఆటస్థలం, ఓపెన్ జిమ్, పచ్చదనంతో కూడిన వినోద ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కుటుంబాలతో వచ్చి విశ్రాంతి తీసుకునే నగరంలోని ప్రధాన వినోద కేంద్రంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ప్రధాన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మూడు చెరువులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన హైడ్రా, ఉప్పల్ నల్లచెరువును కూడా త్వరలో హైదరాబాద్‌కు మరో కీలక జలవనరుగా, ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతోంది.

## ఎన్ఎస్ఆర్ ఆస్పత్రిలో ఉచిత యూరాలజీ వైద్య శిబిరం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక ఉచిత యూరాలజీ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది.ఈ నెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించే శిబిరంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ జి. మోహన్ చంద్ రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించనున్నారు. మూత్ర సమస్యలు, కిడ్నీలో రాళ్లు, ఇన్ఫెక్షన్లు, ప్రోస్టేట్ సమస్యలు తదితర వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.శిబిరంలో రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, క్రియాటినిన్, అల్ట్రాసౌండ్ పరీక్షలు వైద్యుల సూచన మేరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర పరీక్షలపై 50 శాతం వరకు రాయితీ అందిస్తామని తెలిపారు.శిబిరం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని, ప్రజలు ముందుగా పేర్లు నమోదు చేసుకుని సేవలను వినియోగించుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం కోరింది.

## మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల ప్రదానం



జహీరాబాద్, నేటిధాత్రి: గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా నిర్వహించిన మల్టీ స్కిల్ టెక్నీషియన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.సంగారెడ్డిలో పీపుల్ ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమానికి డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు విజేందర్ రెడ్డి, నాగరాజు, పీపుల్ ట్రీ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, సెంటర్ హెడ్ నవీన్ గౌడ్ హాజరయ్యారు.శిక్షణార్థులకు సాంకేతిక, ప్రాయోగిక నైపుణ్యాలు అందించిన ట్రైనర్లు ప్రశాంత్, హారికలను అభినందించారు. యువత క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అతిథులు సూచించారు. గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డెక్కన్ టోల్‌వేస్, సెక్యూరా గ్రూప్, పీపుల్ ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. త్వరలో కొత్త బ్యాచ్ ప్రారంభం కానుందని, శిక్షణార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## పాఠశాలల్లో నమోదు పెంచాలి: ఎంఈఓ కుమారస్వామి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అన్నారు.మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెండో విడత ఇంటిగ్రేటెడ్ ఇన్‌సర్వీస్ టీచర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను పెంపొందించడమే శిక్షణ లక్ష్యమన్నారు.రెమిడీయేషన్, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు, క్రియాశీల బోధనా పద్ధతులు, ఎఫ్ఎల్ఎన్ అభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, ఎమ్మార్పీలు రాజ్‌కుమార్, వేణుమాధవ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు బొగ్గు బ్లాక్ సింగరేణికే ఇవ్వాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను వేలం వేయకుండా నేరుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లిలోని జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎంకు వినతిపత్రం అందజేశారు.నాయకులు మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని కోరారు. మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను అడ్డుకోవాలని, వేలం ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ, ఎంఈఓలకు మెమోలు జారీ చేయాలి:

### ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ శాఖ ఏఈలు, ఎంఈఓలకు మెమోలు జారీ చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు.రేవల్లి, ఏదుల మండల సర్వసభ్య సమావేశాల్లో శనివారం పాల్గొన్న ఎమ్మెల్యే వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలని సూచించారు.రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించి ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే కోరారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.విద్యుత్ రంగంలో నియోజకవర్గానికి రూ.180 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గీతం 17వ స్నాతకోత్సవం వైభవంగా

### 1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం.. ముఖ్య అతిథిగా రాజమౌళి



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 17వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు.ఇందులో 1532 మంది అండర్‌గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్, 86 మంది



పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు.ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ అధ్యక్షత వహించగా, ఉపకులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా పాల్గొన్నారు.చేనేత రంగంలో విశేష సేవలు అందించిన గజం గోవర్ధన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 17 బంగారు పతకాలు అందించారు.

విద్యార్థులు కష్టపడి, లక్ష్యంతో ముందుకు సాగాలని రాజమౌళి సూచించారు.

పెద్ద కలలు కనడం, నిరంతరం నేర్చుకోవడం, వినయంగా ఉండటం విజయానికి కీలకమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకున్న 26 మందిపై కేసులు

### క్రిమినల్ చర్యలు తప్పవు: ఎస్పీ సునీతారెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:** బాల కార్మికులను పనిలో పెట్టుకుని వెట్టి చాకిరీ చేయించిన 26 మంది యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి తెలిపారు.వనపర్తి పట్టణంలోని హోటళ్లు, సూపర్ మార్కెట్లు, రైస్ మిల్లులు, చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, బట్టల దుకాణాలు, వెల్డింగ్ షాపులు, మెకానిక్ షాపులు, కోళ్ల ఫారాలు, దాబాల్లో బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాల కార్మికుల వివరాలను ప్రజలు 1098 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## రూ.87 కోట్ల ధాన్యం అక్రమాలపై కేసులు

### మిల్లుల్లో విజిలెన్స్ తనిఖీలు

**జగిత్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లాలోని మూడు రైస్‌మిల్లుల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి మళ్లించినట్లు గుర్తించారు.విజిలెన్స్ అదనపు ఎస్పీ బసవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఎస్. జితేందర్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీ అభయాంజనేయ సాయి రైస్‌మిల్, శ్రీ లక్ష్మీ బాలాజీ ఇండస్ట్రీస్, లక్ష్మీ గణపతి ఇండస్ట్రీస్‌లలో తనిఖీలు చేపట్టారు. ప్రాథమిక విచారణలో సుమారు రూ.87 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం అక్రమంగా పక్కదారి మళ్లించినట్లు గుర్తించారు.దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిల్లు యజమాని కొండ లక్ష్మణ్‌తో పాటు సంబంధిత యాజమాన్యాలపై జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

### నాణ్యమైన భోజనం, బోధనపై దృష్టి: జిల్లా గిరిజన సంక్షేమ అధికారి....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్ శనివారం గొల్లబుద్దారం, మహాముత్తారం ఎస్టీ బాలుర వసతి గృహాలు, పెగడపల్లి, ముక్కునూరు ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం, హాస్టల్ నిర్వహణ, బోధన విధానాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాలను పెంచడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఫలితాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

▶▶ భూముల ధరల సవరణతో స్టాంపులు--రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల

▶▶ కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం

▶▶ నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు

▶▶ భూ అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ

▶▶ త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం

▶▶ పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం



**హైదరాబాద్, నేటిధాత్రి:** ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార--పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అలాగే ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో కూడా తేలుస్తామన్నారు.తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క అంగుళం భూమి కూడా చేర్చలేదుప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు.రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీ-సర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ సంఖ్య కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు.రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటిపై సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.సీఆర్ఆర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని, అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే తుది బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు.భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని తెలిపారు. స్టాంపులు--రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ పత్రాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

▶▶ గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన...

▶▶ పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి....

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని పేర్కొన్నారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టులో పూడిక కారణంగా నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యేక పూడికతీత ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణకు ప్రభుత్వం శాస్త్రీయ చర్యలు తీసుకుంటోందని, వాటిని సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా సమర్థించిందని తెలిపారు.ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మించిందని, అది ప్రాణహిత చేవెళ్ల పథకంలో భాగమని స్పష్టం చేశారు. దానిని కూడా తామే నిర్మించినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు 60 ఏళ్లు పూర్తయినా దృఢంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రం కొద్ది ఏళ్లకే దెబ్బతిన్నాయని అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణ సాగునీటి పరిస్థితులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని, నాగార్జునసాగర్‌కు కూడా ఎగువ నుంచి నీటి ప్రవాహం వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. రైతులకు సాగునీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## వర్తక సంఘం నేతలకు బీజేపీఎంపీల అభినందనలు



**వనపర్తి, నేటిధాత్రి:** కాశీ యాత్ర సందర్భంగా వర్తక సంఘం సభ్యులను బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, జక్కు రఘునందన్ అభినందించినట్లు వర్తక సంఘం నేత కొండా కిషోర్ తెలిపారు.ఢిల్లీలో శుక్రవారం బీజేపీ ఎంపీలను వనపర్తి వర్తక సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాశీ, అయోధ్య, ఢిల్లీ, ప్రయాగ్‌రాజ్ ప్రాంతాల పర్యటనకు వెళ్లిన సుమారు 95 మంది వర్తకులను, సంఘం అధ్యక్షుడు పాలాది సుమన్ ఆధ్వర్యంలోని కమిటీని ఎంపీలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గజ్జెల మణిదీప్, పాపిశెట్టి సాయినాథ్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్‌ను వర్తక సంఘం ప్రతినిధులు సన్మానించారు.

# ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం!

డెస్క్, నేటిధాత్రి:
పోర్టులు, విమానాశ్రయాలు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండటం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలిసివచ్చే అంశాలు. రోడ్లు గ్రామాలను అనుసంధానం చేస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి.
నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అంతర్జాతీయ స్థాయి విమాన రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది.
ఆంధ్రప్రదేశ్‌లో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం జరిగిందనే అభిప్రాయాలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది.
ఒకవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి గేట్‌వేను తెరిచారు. అమరావతి రాజధాని నిర్మాణం కూడా వేగంగా సాగుతోంది. అలాగే పోలవరం ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయి. అభివృద్ధిలో మనదైన ముద్ర వేస్తే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారనే లక్ష్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.

## విశాఖకు ప్రత్యామ్నాయంగా భోగాపురం

దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా కొనసాగుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నౌకాదళ ఆధీనంలో ఉండటంతో అంతర్జాతీయ విమాన సేవలను విస్తరించడంలో పరిమితులు ఉన్నాయి.
ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ప్రభుత్వం భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. విశాఖ నగరానికి సమీపంలో ఉండటం ఉత్తరాంధ్ర అభివృద్ధికి అనుకూలంగా మారింది.
విశాఖలో పూర్తిస్థాయి అంతర్జాతీయ విమానాశ్రయం లేకపోవడంతో ప్రముఖ విమానయాన సంస్థలు తగినన్ని సేవలు అందించలేకపోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య,



పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే రాష్ట్ర విభజన అనంతరం భోగాపురం విమానాశ్రయానికి ప్రాధాన్యత ఇచ్చారు.

## గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంగా రూపకల్పన

2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయంగానే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతు కేంద్రాలు, పైలట్ శిక్షణ కేంద్రాలు, రవాణా సదుపాయాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని రూపొందించారు. భూసేకరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు పునరావాస ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత పనులు మరింత వేగం పుంజుకున్నాయి. దాదాపు 12 ఏళ్ల తర్వాత చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావడంతో భోగాపురం విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయి.

## దశాబ్దాల కల సాకారం

చరిత్రలో 2026 ఆగస్టు 1 ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అలాంటి ప్రాజెక్టుల్లో ఒకటి. మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనతోనే అత్యాధునిక సౌకర్యాలతో భోగాపురం విమానాశ్రయాన్ని తీర్చిదిద్దారు.

## దేశంలోనే అత్యాధునిక విమానాశ్రయాల్లో ఒకటి

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల అభివృద్ధిలో భోగాపురం ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలిచింది. జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాల అనుసంధానంతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చారిత్రాత్మక విజయం. భోగాపురం కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదు. ఇది ఉత్తరాంధ్ర ఆత్మవిశ్వాసానికి, కొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు ప్రతీకగా నిలవనుంది. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన ఈ విమానాశ్రయం దేశంలోని అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల్లో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల పొడవైన కోడ్-4ఈ రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు సైతం సులభంగా దిగగలవు. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా టెర్మినల్‌ను రూపొందించారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో నిర్మించిన ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# భారత్ మెస్ దారి బంద్?




"నేటిధాత్రి",వరంగల్,

- ●1957లో జాయింట్ ప్యాసేజ్...
- ●2026లో ఎలా మారింది?
- ●భారత్ మెస్‌కు దారి మూసివేతపై అనుమానాలు...?
- ●వాస్తవాలు తేల్చాల్సిన బాధ్యత అధికారులదే..

### ●1957 డాక్యుమెంట్‌లో జాయింట్ ప్యాసేజ్..

### ●2026లో ఎలా మారింది?

1957 నాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో జాయింట్ ప్యాసేజ్‌గా నమోదైన దారి ప్రస్తుతం ప్రైవేట్ స్థలంగా ఎలా మారిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై పాత రికార్డులను పరిశీలించి వాస్తవాలు వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు.

### పది మందికి అన్నం పెట్టే హోటల్‌కు దారి లేకుండా కుట్ర జరుగుతోందా?

భారత్ మెస్‌కు వచ్చే వాహనాలు లోపలికి రాకుండా గేటుకు తాళం వేయడం వల్ల వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని మెస్ యజమాని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇదే విధంగా దారి లేకుండా చేయాలనే ప్రయత్నాలు జరిగాయని ఆయన చెబుతున్నారు.

### జాయింట్ ప్యాసేజ్ అని తెలిసి కూడా కొనుగోలు చేశారా?

జాయింట్ (పొత్తుల) దారి అని రికార్డుల్లో తెలిసి కూడా ఆ స్థలాన్ని కొనుగోలు చేసి, ఇప్పుడు గేటు ఏర్పాటు చేసి
రాకపోకలను అడ్డుకోవడం
ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు
వినిపిస్తున్నాయి.

### హోటల్‌కు దారేది...? సమాధానం చెప్పేది ఎవరు?

అతి తక్కువ ధరలలో ప్రజలకు సేవలందిస్తున్న హోటల్‌కు రాకపోకల మార్గం లేకుండా చేస్తే బాధ్యత ఎవరిది? రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ అధికారులు పాత డాక్యుమెంట్లు, రికార్డులను
పరిశీలించి వాస్తవాలు నిర్ధారించి, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఎర్రబస్సు కాదు.. ఎయిర్‌బస్సులు వాలుతాయి

- ●కళ్లు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుంది
- ●భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ●ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చారన్న మంత్రి నారా లోకేశ్

విజయనగరం, నేటిధాత్రి:
ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం భోగావురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మాట్లాడారు.
భోగావురం విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు భోగాపురం విమానాశ్రయం సింహద్వారంగా మారనుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి భోగావురం కేంద్ర బిందువుగా నిలవనుందని అన్నారు. ఒకప్పుడు ఎర్రబస్సు కూడా తిరగని ప్రాంతమని కొందరు హేళన చేశారని, ఇప్పుడు అదే ప్రాంతంలో అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించే స్థాయికి



చేరుకుందని తెలిపారు. "కళ్లు తెరిచి చూడండి.. ఎయిర్‌బస్సులు తిరిగే ప్రాంతంగా మారింది" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇది ప్రతి ఇంటి పండుగ అని పేర్కొన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగనుందని తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి ఉందని కొనియాడారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా మోదీ నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజన్-2047, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు వివరించారు.

### ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల కలలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెక్కలిచ్చారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడిచిన ప్రాంతం ఉత్తరాంధ్ర అని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శక్తివంతమైన ఇంజిన్‌గా మారనుందని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ విమానాశ్రయం కీలక పాత్ర పోషించనుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి మోదీ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రధాని సహకారంతోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతం ఇకపై మరింత అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతం నుంచి వలసలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఎర్రబస్సు రాదన్న ప్రాంతానికి ఇప్పుడు విమానాశ్రయం వచ్చింది.. మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చారు" అని లోకేశ్ అన్నారు. శరవేగంగా విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తి చేసిన జీఎంఆర్ సంస్థకు అభినందనలు తెలిపారు.

# కమలాపూర్ అన్ని గ్రామాలకు ఆదర్శం

## ఊరు కోసం శ్రమదానంతో స్వచ్ఛతకు శ్రీకారం





- ●ప్రతి శనివారం గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అభినందనీయం: ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్, నేటిధాత్రి:
ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలుచుకుంటూ కమలాపూర్ గ్రామం రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ వారపు 'ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కమలాపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యులు, సిబ్బంది, వైద్యులు, వైద్యశాఖ సిబ్బందితో కలిసి శ్రమదానం నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించి పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రతి శనివారం నిరంతరంగా శ్రమదానం నిర్వహిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. గ్రామపంచాయతీల్లో సిబ్బంది కొరత, నిధుల పరిమితి ఉన్నప్పటికీ ప్రజలను భాగస్వాములను చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.
కమలాపూర్ గ్రామం రాష్ట్రస్థాయితో పాటు జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందే వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చందు నాయక్ మాట్లాడుతూ, ఆస్పత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా మార్చడం ఎంతో సంతోషకరమని అన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని కొనియాడారు.
గ్రామ సర్పంచ్ పంపు సతీష్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల శ్రమ విలువను ప్రజలకు తెలియజేయడంతో పాటు గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడమే ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగరాజు, వార్డు సభ్యులు ఎండబెల్లి మల్లారెడ్డి, ఆవునూరి తిరుపతి, పుల్ల ఐలయ్య, నాయకులు అశోక్, నోటం సంపత్, తుమ్మ రాజేష్, బైరీ రాజేష్, పచ్చిమట్ల కుమారస్వామి, చేనుమల్ల రంజిత్, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది తిరుమలలో రెండు బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వరుసగా నిర్వహణ

తిరుమల, నేటిధాత్రి:
తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తనున్నాయి.
సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.
సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.
బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వాహన సేవలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి టీటీడీ భారీ ఏర్పాట్లు చేపడుతోంది.
బ్రహ్మోత్సవాల వాహన సేవల వివరాలు
సెప్టెంబర్ 15:
సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.
సెప్టెంబర్ 16:
ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం.
సెప్టెంబర్ 17:
ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం.
సెప్టెంబర్ 18:
ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వభూపాల వాహనం.
సెప్టెంబర్ 19:
ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకు గరుడ వాహనం.
సెప్టెంబర్ 20:
ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం.
సెప్టెంబర్ 21:
ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం.
సెప్టెంబర్ 22:
ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం.
సెప్టెంబర్ 23:
ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.
బ్రహ్మోత్సవాల సమయంలో సిఫారసు లేఖలపై దర్శనాలను అనుమతించబోమని టీటీడీ అధికారులు తెలిపారు.

# పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఎల్లంపల్లి

## -సందర్శకుల రాకపై అధికారుల ఆంక్షలు

కరీంనగర్, నేటిధాత్రి:
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువ కావడంతో అందాలు వీక్షించేందుకు వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోంది.
అయితే ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత నేపథ్యంలో అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్లే మార్గంలో గుడిపేట చేపల మార్కెట్ వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి సందర్శకులను అనుమతించడం లేదు.
దీంతో ప్రాజెక్టు అందాలను వీక్షించేందుకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. అధికారులు, నీటిపారుదల శాఖ తీరుపై స్థానికులు, పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం అనంతరం అవతలి వైపున ఉన్న పెద్దపల్లి జిల్లాకు చిన్న వాహనాల రాకపోకలకు అనుమతులు ఇవ్వడంతో ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తున్నారు.
రామగుండంలోని ఎన్టీపీసీలో విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఈ మార్గాన్నే ఎక్కువగా వినియోగిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో పనిచేసే కూలీలు, ఇతర కార్మికులు కూడా నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు.
అలాగే పాల వ్యాపారులు ప్రతిరోజూ మంచిర్యాల జిల్లా కేంద్రానికి ఈ మార్గం ద్వారానే వెళ్తుంటారు. ప్రస్తుతం ప్రాజెక్టు పైకి వెళ్లేందుకు ఆంక్షలు విధించడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# మాదిగ లాయర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పెండ్యాల అనిల్ కుమార్ నియామకం

వరంగల్, నేటిధాత్రి.
మాదిగ లాయర్స్ ఫెడరేషన్ (ఎం ఎల్ ఎఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా న్యాయవాది పెండ్యాల అనిల్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని విద్యుత్ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమక్షంలో కొత్త కమిటీలను ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వి.వి. రత్నం, రాష్ట్ర అధ్యక్షుడు వీరేష్, బార్ కౌన్సిల్ సభ్యుడు



బైరపాక జయకర్, సీనియర్ న్యాయవాదులు కొంగర పూర్ణచందర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన పెండ్యాల అనిల్ కుమార్, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూచనల మేరకు సంస్థ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమం మరియు అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి న్యాయవాదికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతిభకు పదును పెడితే సాధ్యం కానిదేదీ లేదు

బాసర, నేటిధాత్రి:
గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెడితే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర మాజీ డీజీపీ డాక్టర్ కె. మహేందర్ రెడ్డి అన్నారు.
శనివారం ఆర్జీయూకేటీ విశ్వవిద్యాలయంలో పీయూసీ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, సరైన దిశలో కృషి చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు.
జీవితంలో ఉన్నత విజయాలను సాధించాలంటే నిరంతర అధ్యయనం, క్రమశిక్షణ, సమయపాలన, సానుకూల దృక్పథం అవసరమని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భాషా ప్రావీణ్యం, సబ్జెక్టుపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.
ప్రతి అంశంపై జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచనా విధానం అలవర్చుకుంటే విజయాన్ని సులభంగా చేరుకోవచ్చని చెప్పారు. తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలు, కఠోర శ్రమ, పట్టుదల, నైతిక విలువలే తనను ఉన్నత స్థానానికి చేర్చాయని గుర్తు చేసుకున్నారు.
ప్రతి విద్యార్థి పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో నూతన పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.
విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించాలనే



లక్ష్యంతో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ మహేందర్ రెడ్డి వంటి విశిష్ట వ్యక్తుల అనుభవాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, డీన్లు, అధ్యాపకులు, పరిపాలనాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షమాపణలు కాదు.. కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

## -ప్రధాని మోదీ క్షమాపణలపై అభిజీత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?" అంటూ ఆయన సామాజిక మాధ్యమం ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ సామాజిక మాధ్యమంలో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని క్షమిస్తున్నట్లు తెలిపారు. వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ వీడియోపై స్పందించిన అభిజీత్ దీప్కే, "క్షమించామని చెప్పడం మాత్రమే సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?" అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, "ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి,అధికార పార్టీకి మరొకటా?" అంటూ విమర్శించారు.
ఇదిలా ఉండగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది. తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999